


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 57 | మంగళవారం 25 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 57 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 25 TUESDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00

## రూ.5,258.68 కోట్లతో టీటీడీ వార్షిక బడ్జెట్...

### అంచనాలు, కేటాయింపులు ఇవిగో!



అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) 2025-26 సంవత్సరానికి గాను రూ.5,258.68 కోట్ల వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు ఆదేశాల మేరకు అధికారులు వ్యయాలను క్రమబద్ధీకరించి, భక్తులకు మరింత మేలు జరిగేలా, హిందూ ధర్మ వ్యాప్తికి తోడ్పడేలా ఈ బడ్జెట్‌ను రూపొందించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఇది రూ.78.83 కోట్లు అధికం. కొంతమేర కేటాయింపులను తగ్గించారు.ఈ బడ్జెట్‌లో వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయాన్ని అంచనా వేశారు. హుండీ కానుకల ద్వారా రూ.1,729 కోట్లు, బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ ద్వారా రూ.1,310 కోట్లు, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.600 కోట్లు, దర్శనం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.310 కోట్లు, ఆర్జిత సేవల టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.130 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. గదులు, కళ్యాణమండపాల అద్దెల ద్వారా రూ.157 కోట్లు, తలనీలాల విక్రయం ద్వారా రూ.176.5 కోట్లు ఆదాయం సమకూరనుంది .కేటాయింపుల విషయానికి వస్తే, ఉద్యోగుల జీతభత్యాల కోసం రూ.1,773.75 కోట్లు, ముడి సరుకుల కొనుగోలుకు రూ.768.5 కోట్లు, కార్పస్, బ్యాంక్ డిపాజిట్లకు రూ.800 కోట్లు కేటాయించారు. ఇంజనీరింగ్ పనుల కోసం రూ.350 కోట్లు, గరుడ వారధి పనులకు రూ.28 కోట్లు, స్విమ్స్ ఆసుపత్రికి రూ.120 కోట్లు కేటాయించారు. ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీస్‌కు రూ.80 కోట్లు, ఇతర సంస్థల గ్రాంట్లకు రూ.130 కోట్లు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రాజెక్టులు మరియు అనుబంధ ప్రాజెక్టులకు రూ.121.5 కోట్లు కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం కింద రూ.50 కోట్లు, టీటీడీ విద్యాసంస్థలు, ఇతర యూనివర్సిటీల గ్రాంట్లకు రూ.189 కోట్లు కేటాయించారు. ఆరోగ్యం, పారిశుద్ధ్యం కోసం రూ.203 కోట్లు, నిఘా, భద్రతా విభాగానికి రూ.191 కోట్లు కేటాయించారు. టీటీడీ వైద్యశాలలకు రూ.41 కోట్లు, స్విమ్స్ గ్రాంట్స్ కు రూ.60 కోట్లు, బర్డ్, ప్రాణదాన ట్రస్ట్ లకు రూ.55 కోట్లు కేటాయించారు.

## ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ...

### మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందం



అమరావతి: రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉత్తరాంధ్రలో ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ (GNU) ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ SEU (GNU)తో అవగాహన ఒప్పందం కుదిరింది. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జీఎన్ యూ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఉత్తరాంధ్రలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ స్థాపించడానికి GNU సుమారు రూ.1,300 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ ఒప్పందంతో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందడంతోపాటు 500 మందికి ఉపాధి లభిస్తుంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు మద్దతుగా పెట్టుబడి, సాంకేతికత, ప్రణాళిక రూపకల్పన, ఎక్విప్ మెంట్ లలో GNU బలాలను ఉపయోగించుకోవడం ఈ సహకారం లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... జార్జియన్ నేషనల్ యూనివర్సిటీతో ఈ ఒప్పందం మన విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందని అన్నారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న మా ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని అన్నారు. 2002లో స్థాపించబడిన జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ SEU జార్జియాలో అతిపెద్ద యూనివర్సిటీగా అవతరించడమేగాక, అంతర్జాతీయంగా పేరెన్నికగన్న డైనమిక్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఉంది. 1,100 మందికి పైగా నైపుణ్యం కలిగిన అధ్యాపక సిబ్బందిని కలిగి ఉన్న ఈ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన సుమారు 52,500 మంది పూర్వవిద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాల్లో స్థిరపడ్డారు. జీఎన్ యూ ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 4 ఇంటర్నేషనల్ అక్రిడిటేడెట్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్స్ తోపాటు పలు అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల కొలాబరేషన్ కలిగి ఉంది. ఫండింగ్ తో కూడిన ఇంటర్నేషనల్ ఎక్ఛేంజి ప్రోగ్రామ్ లను కూడా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో జీఎన్ యూ వ్యవస్థాపకుడు, రెక్టార్ డాక్టర్ గియా కాప్టెలిష్విలి, విద్యావ్యవహారాల వైస్ రెక్టార్ ప్రొఫెసర్ జార్జ్ గవ్రాడ్జే, అడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్ వైస్ రెక్టార్ డాక్టర్ గొడెర్జి బుచాష్విలి, ఫైనాన్స్ అండ్ రిసోర్సెస్ వైస్ రెక్టార్ లెవాన్ కలందరిష్విలి, ఇండియా ఆపరేషన్స్ అండ్ అడ్మిషన్స్ డైరక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి, ఆత్మీయ ఎడ్యుకేషన్ ఫౌండర్, ఛైర్మన్ హష్మిక్ వాఘేలా, సిఇఓ చిరాగ్ వాఘేలా, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తా, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులోని కాఫీ ప్రియులకు శుభవార్త: సీఎం చంద్రబాబు

అమరావతి: దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. పార్లమెంటులో కాఫీ ప్రియులకు శుభవార్త... మీరు ఇకపై పార్లమెంటు ఆవరణలోనే తయారుచేసిన అరకు కాఫీని ఆస్వాదించవచ్చు అంటూ ట్వీట్ చేశారు. "మన్ కీ బాత్ కార్యక్రమంలో అరకు కాఫీ గురించి ప్రోత్సాహ వచనాలు మాట్లాడిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. అలాగే, పార్లమెంటు ఆవరణలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేసుకునేందుకు ఎంతో ఉదారంగా అనుమతి ఇచ్చిన లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు ధన్యవాదాలు. ఈ మైలురాయి వంటి ఘటనను సాకారం చేయడంలో తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వ కంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ముఖ్యంగా, పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు కావడం మన గిరిజన రైతులకు గర్వకారణం. వారి అంకితభావం, కృషి అరకు కాఫీని జాతీయస్థాయిలో ఉన్నతంగా నిలిపాయి. మనం ప్రతి కప్పును ఆస్వాదిస్తున్నప్పుడు మన గిరిజన రైతుల స్ఫూర్తిదాయక ప్రస్థానాన్ని కూడా గుర్తుచేసు కుందాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.ఈ మేరకు పార్లమెంటు ఆవరణలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవం ఫొటోలను కూడా చంద్రబాబు పంచుకున్నారు.



## విశాఖ, కడపలో స్థానిక సంస్థల రాజకీయ వేడి... క్యాంపు రాజకీయాలకు తెరలేపిన వైసీపీ!

అమరావతి: విశాఖ, కడపలో స్థానిక సంస్థలకు సంబంధించి రాజకీయ వేడి నెలకొంది. విశాఖలో మేయర్ పీఠం చేజిక్కించుకోవడంపై కన్నేసిన కూటమి... మేయర్ హరి వెంకటకుమారికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ఇచ్చింది. దాంతో నగర పాలక సంస్థలో బలపరీక్ష అనివార్యమైంది. మేయర్ పీఠం దక్కించుకోవాలంటే కూటమికి 64 ఓట్లు కావాలి... ప్రస్తుతం ఉన్న బలం దృష్ట్యా మరో నలుగురు కార్పొరేటర్లు కూటమి వైపు వస్తే సరిపోతుంది. అయితే గెలుపు తమదేనని డిప్యూటీ మేయర్ జీఎం శ్రీధర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అవతలి



పక్షం వైపు వెళ్లిన వారు కూడా మళ్లీ తమ గూటికే రాబోతున్నారని అన్నారు. జగన్, బొత్స, అమర్నాథ్ ల అండదం డలతో బలపరీక్షలో తామే నెగ్గబోతున్నామని అన్నారు. అటు కడప జిల్లా పరిషత్ లోనూ ఇదే తరహా సీన్ నెలకొంది. కడప జెడ్పీలో మొత్తం 50 స్థానాలు ఉండగా... ప్రస్తుతం వైసీపీ బలం 39గా ఉంది. కడపలో మార్చి 27న జెడ్పీ ఛైర్మన్ ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో, వైసీపీ వర్గం క్యాంపు రాజకీయాలకు తెరలేపింది. ప్రస్తుతానికి తమ వర్గంలో ఉన్న కార్పొరేటర్లను, జెడ్పీమెంబర్లను కాపాడుకోవడంపై దృష్టినిలిపింది. వారిలో కొందరిని ఊటీకి, మరికొందరిని బెంగళూరుకు తరలించి నట్టు తెలుస్తోంది. పలువురు కుటుంబ సమేతంగా తరలి వెళ్లినట్టు సమాచారం.

## తెలంగాణలో పెరగనున్న రిజిస్ట్రేషన్ ఛార్జీలు

హైదరాబాద్: : ఎల్ఆర్ఎస్ పై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతానికి ఎల్ఆర్ఎస్ గడువు పెంచే ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు. ఆశించిన స్థాయిలో స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. అక్రమ లేఅవుట్లను రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్లను సస్పెండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు.ఎవరూ ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో ఎల్ఆర్ఎస్ అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. భూముల రిజిస్ట్రేషన్ కు సర్వే మ్యాప్ తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. భూమికి మ్యాప్ లేని వారికి కూడా సర్వే చేయించి



నిర్ధారిస్తామని తెలిపారు. భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయని స్పష్టం చేశారు. దాదాపు వెయ్యి మంది సర్వేయర్లను నియమిస్తామని మంత్రి వెల్లడించారు.

## బోరుగడ్డకు పోలీసుల షాక్- హైకోర్టు కీలక ఆదేశాలు..!

అమరావతి: ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతలపై తీవ్ర వ్యాఖ్యలతో రెచ్చిపోయిన వైసీపీ సానుభూతిపరుడు బోరుగడ్డ అనిల్ కుమార్ కు ఇప్పుడు చుక్కలు కనిపిస్తున్నాయి. ఆయనపై నమోదైన పలు కేసుల్లో రిమాండ్ ఖైదీగా రాజమండ్రి జైల్లో గడుపుతున్న నేపథ్యంలో తల్లి అనారోగ్యం కారణంగా హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే సకాలంలో రాజమండ్రి జైల్లో ఆయన తిరిగి లొంగిపోకపోవ డంతో ప్రభుత్వానికి మరో అస్త్రం దొరికినట్లయి ంది.ఈ నేపథ్యంలో పోలీసులు బోరుగడ్డ అనిల్ కుమార్ పై హైకోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు.. బోరుగడ్డ అనిల్ కుమార్ రాజమండ్రి జైల్లో సకాలంలో ఎందుకు లొంగిపోలేదో వివరణ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో బోరుగడ్డ ఇరుకునపడ్డారు. వాస్తవానికి బోరుగడ్డ లొంగిపోవాల్సిన తేదీ సాయంత్రం లొంగిపోకుండా ఆ తర్వాత రోజు ఉదయం రాజమండ్రి జైలుకు వచ్చి సరెండర్ అయ్యారు. దీంతో రాజమండ్రి జైలు అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు ఆధారంగానే పోలీసులు కోర్టు ధిక్కరణ



పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఇవాళ విచారణ సందర్భంగా బోరుగడ్డ అనిల్ కుమార్ తప్పుడు మెడికల్ సర్టిఫికెట్ తీసుకుని దాని ఆధారంగా మధ్యంతర బెయిల్ గడువు పొడిగించు కున్నారంటూ పోలీసులు చేసిన ఆరోపణలపై సీల్డ్ కవర్ లో ఆధారాలు సమర్పించాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో పోలీసులు బోరుగడ్డ అనిల్ కుమార్ తల్లి అనారోగ్యంపై మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చిన వ్యవహారంలో డాక్టర్ వివరాలు, ఇతర పత్రాలు సమర్పించేందుకు సిద్ధమవుతున్నారు.

## జడ్జి నివాసంలో నోట్ల కట్టలు... కీలక నిర్ణయం తీసుకున్న ఢిల్లీ హైకోర్టు

### జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం: నోట్ల కట్టలు బయటపడినట్టు వార్తలు ఆయనను న్యాయపరమైన విధుల నుంచి తప్పించిన ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్ర

న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో పెద్ద మొత్తంలో నగదు కట్టలు బయటపడ్డా యన్న వార్తలు తీవ్ర కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో దిల్లీ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధుల నుంచి తప్పిస్తూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ ప్రకటిం చింది. తదు పరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ నిర్ణ యం అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది.

**పోలీసులు సేకరించిన వీడియో ఆధారంగా...:** జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్నిప్రమాదం జరిగినప్పుడు పోలీసులు తీసిన వీడియోలో కాలిపోయిన నోట్ల కట్టలు కనిపించాయి. ఈ వీడియోను ఢిల్లీ పోలీస్ కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయకు సమర్పిం చారు. ఆయన ఈ విషయాన్ని నివేదిక రూపం లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్



ఖన్నాకు అందజేశారు. సుప్రీంకోర్టు ఈ విషయంపై వెంటనే స్పందించి, నివేదికలోని ఫొటోలు, వీడియోలతో సహా మొత్తం సమాచారాన్ని తన వెబ్‌సైట్‌లో ఉంచింది.

**విచారణకు ముగ్గురు న్యాయమూర్తులతో కమిటీ ఏర్పాటు :** ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ వీలైనంత త్వరగా విచారణ ప్రారంభించనుంది. అయితే, విచారణకు సంబంధించిన తుది గడువును మాత్రం నిర్ణయించలేదు.

**ఆరోపణలను ఖండించిన జస్టిస్ యశ్వంత్ వర్మ :** జస్టిస్ యశ్వంత్ వర్మ ఈ ఆరోపణలను ఖండించారు. తాను లేదా తన కుటుంబ సభ్యులు ఎవరూ గదిలో నగదు కట్టలు ఉంచలేదని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఇచ్చిన వివరణలో స్పష్టం చేశారు. ఇది తన ప్రతిష్ఠను దిగజార్చేందుకు జరిగిన కుట్ర అని ఆయన పేర్కొన్నారు. తమ నగదు లావాదేవీలన్నీ బ్యాంకుల ద్వారానే జరుగుతాయని, తాము యూపీఐ మరియు కార్డులను ఉపయో గిస్తామని తెలిపారు. ఆ గదిని సాధారణంగా ఉపయోగించని ఫర్నిచర్, సీసాలు, పరుపులు, పాత స్పీకర్ల వంటి వస్తువులను భద్రపర చడానికి స్టోర్ రూమ్ లాగా ఉపయోగిస్తామని ఆయన వివరించారు.

# ఏప్రిల్ ఒకటో తేదీ సీఎం పర్యటన బీ ఎలర్ట్ ..




రాయల్ జర్నలిజం(బాపట్ల)మార్చి 24: పేదల సేవలో పింఛన్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చినగంజాం మండలం చిన్న గొల్లపాలెం గ్రామానికి రానున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. ఏప్రిల్ ఒకటో తేదీన సీఎం పర్యటన ఖరారు నేపథ్యంలో జిల్లా అధికారులతో సోమవారం స్థానిక పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన జయప్రదం చేసేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. పర్చూరు నియోజకవర్గం పరిధిలోని చిన్నగంజాం మండలం పెదగంజాం రెవిన్యూ గ్రామం చిన్న గొల్లపాలెం గ్రామాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సందర్శిస్తారని చెప్పారు. తొలుత వృద్ధులు, ఒంటరి మహిళ, దివ్యాంగులైన లబ్ధిదారులతో మాట్లాడి, వారికి పింఛన్ పంపిణీ చేస్తారు. 45 నిమిషాల పాటు పింఛన్ లబ్ధిదారు లతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి గడుపుతారని కలెక్టర్ చెప్పారు. తదుపరి ఏర్పాటు చేసే ప్రజావేదిక ద్వారా ప్రజలనుద్దేశించి సభలో సీఎం ప్రసంగిస్తారన్నారు. సభ పూర్తి కాగానే ఒక గంట పాటు పార్టీ కార్యకర్తలతో సీఎం సమావేశం అవుతారన్నారు. తదుపరి జిల్లా అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. మొత్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన చినగంజాం మండలంలో నాలుగు గంటలపాటు ఉంటుందని వివరించారు. ఈ నేపథ్యంలో కార్యక్రమం జయప్రదం అయ్యేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే చిన్న గొల్లపాలెం గ్రామాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్, ఆర్ డి ఓ, డి ఆర్ డి ఏ పిడి, డ్వామా పిడి మరికొంతమంది అధికారులు పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు. హెలిప్యాడ్ ప్రాంతం, పింఛన్ పంపిణీ చేసే లబ్ధిదారుల నివాస ప్రాంతం, సభా వేదిక, కార్యకర్తల సమావేశం, అధికారుల సమావేశ వేదికలను పరిశీలించాలన్నారు. తనిఖీ అనంతరం ఆ గ్రామంలో సామాజిక వనరులు, అవసరాలు, మౌలిక సదుపాయాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా తక్షణమే చేపట్టే అంశాలపై ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఆయా శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్య



క్రమాలు, పథకాల అమలు తీరుపై సంక్షిప్త సమాచారంతో నివేదిక సిద్ధం చేసుకోవాలని ఆయన సూచిం చారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగా ధర్ గౌడ్, ఆర్ డి ఓ పి.గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగులకు పాల్పడే ముఠాల పై కొనసాగుతున్న పోలీస్ నిఘా...

**యువతను బెట్టింగ్ ఊబిలో లాగడానికి ప్రయతించే వారిని ఉపేక్షించబోము: క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలతో పాటు రౌడీ షీట్స్**

రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 24 : క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, వారి పై రౌడీ షీట్స్ తెరవడానికి కూడా వెనుకాడబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తే ఉపేక్షించబోమని వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సోమవారం జిల్లా ఎస్పీ హెచ్చరించారు. బెట్టింగ్ అనేది యువత భవిష్యత్తును ఏ విధంగా ప్రభావితం చేస్తుంది. దాని వలన కలిగే అనర్థాలు, ఎదురయ్యే ఆర్థికపరమైన సమస్యల గురించి విద్యార్థులకు, యువతకు విస్తృత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. గతంలో బెట్టింగ్ లకు పాల్పడిన వారిని, పాల్పడడానికి అవకాశం ఉన్నవారిని గుర్తించి వారు మరల బెట్టింగ్ జోలికి వెళ్లకుండా బైండోవర్ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆన్ లైన్ లో రోజుకొక రకమైన బెట్టింగ్ యాప్‌లు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. వివిధ ఆఫర్స్ తో బెట్టింగ్ ఫ్రీ అంటూ యువతను ఆకర్షించి వారి జీవితాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. ఒకసారి ఆడి చూద్దాం అని సరదాగా మొదలుపెట్టి వీటి బారిన పడిన యువకులు బయటికి రావడమనేది కష్టతరమైన విషయమన్నారు. ఈ బెట్టింగ్స్ కి అలవాటు పడ్డ వాళ్ళు అప్పుల పాలు కావడమే కాకుండా.. చేసిన అప్పులు తీర్చలేక చివరకు ఆత్మ



హత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆన్లైన్ బెట్టింగ్ పై నిఘా ఉంచామన్నారు. బెట్టింగ్ ముఠాలు రేపల్లె, చీరాల, అద్దంకి వంటి మరికొన్ని ప్రదేశాలలో వారి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. దానికి అనుగుణంగా గతంలో బెట్టింగ్ లు నిర్వహిస్తూ వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన 39 మంది కదలికలు నిశితంగా గమనిస్తున్నామన్నారు. చీరాల 1 టౌన్ లో రెండు కేసులలో 11 మంది, రేపల్లె టౌన్ లో ముగ్గురు, వేమూరు పోలీస్ స్టేషన్ పలో 6 గురు, కొల్లూరు పోలీస్ లో ఒకరు, చీరాల టూ టౌన్ లో ఒకరు, వేటపాలెం లో 9 మంది, అద్దంకి లో 8 మందిని గతంలో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కొత్తగా ఎవరైనా బెట్టింగ్ లకు పాల్పడే అవకాశం ఉన్న వారి పై నిఘా ఉంచామన్నారు. బెట్టింగ్ కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను సిద్ధం చేశామన్నారు. ఐపీఎల్‌లో క్రికెట్ బెట్టింగ్ లు పెట్టడం, చట్ట విరుద్ధమైన ఆటలు ఆడటం నేరమన్నారు. అలాంటి వాటికి పాల్పడిన వాళ్ళు, వాటిని నిర్వహిస్తున్న వాళ్లు, చివరకు వాటిని ప్రోత్సహిస్తున్న వాళ్లు సైతం చట్టపరమైన శిక్ష అనుభవించక తప్పదన్నారు. అటువంటి వారి పై రౌడీ షీట్స్ తెరవడానికి కూడా వెనుకాడబోమని ఎస్పీ హెచ్చరించారు. యువత బెట్టింగ్ లకు దూరంగా ఉంటూ తమ ఉజ్వల భవిష్యత్తులో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. క్రికెట్ బెట్టింగ్ లను కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ పరంగా చర్యలు తీసుకుంటున్నామని, స్థానిక ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్, క్రికెట్ బెట్టింగ్స్ లకు పాల్పడినా, వాటిని నిర్వహిస్తున్నా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ లు 100/112 లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్" ఆధ్వర్యంలో చలివేంద్రం





రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 24 : స్థానిక పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్" వారి ఆధ్వర్యంలో సోమవారం మినరల్ వాటర్ తో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం ప్రజలు ఎదుకొనే సమస్యను దృష్టిలోవుం చుకొని అవసరాన్ని గమని ంచి "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్" వారు ఎంతో గొప్ప నిర్ణయం తీసుకొని చలివేంద్రం ఏర్పాటుచేయటం ఆనందదా యక మని నియోజకవర్గ ప్రజా ప్రతినిదిగా వారికి ధన్యవాదములు తెలుపుతు న్నానని ఆయన అన్నారు. నేటి నుండి సుమారు రెండు నెలల కు పైగా ప్రజలు వేసవిని ఎదుర్కొనవలసి వస్తుందని, చలివేంద్రం ఏర్పాతుచేయము మాత్రమే కాకుండా ప్రజలు తాగుటకు నీరు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడవలసిన బాధ్యత మీ అందరి పై ఉందని తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రములు చేయటం వలన బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కు మాత్రమే కాకుండా "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్" అధ్యక్ష, కార్య దర్శులతో పాటు ప్రతి సభ్యునికి ప్రజల్లో మంచి పేరు వస్తుందని అన్నారు. పేదవాడి దాహాన్ని తీర్చడం లో ఉన్న తృప్తి వర్ణిం చలేనిదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రఘునాథరెడ్డి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంద్రేయ, బాపట్ల జిల్లా .....ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి బుర్రా ఆంజనేయులు తో పాటు బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి.... జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కు 48 మంది అర్జీ దారులు**



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 24 : అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మార్చి 24 న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన



కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశిం చారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 48 మంది అర్జీలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో చిన్న బిడ్డలకు తల్లులు పాలిచ్చు గదిని ప్రారంబించిన జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 24 : చిన్న బిడ్డల తల్లుల సౌకర్యార్థం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన చిన్న బిడ్డలకు తల్లులు పాలిచ్చు గదిని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సోమవారం ప్రారంభించారు. ఏదైనా పనుల నిమిత్తం కలెక్టరేట్ కు వచ్చే మహిళలకు ఇది ఎంతో సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. మహిళలు పని ప్రదేశాలలో చిన్న బిడ్డలకు తల్లులు పాలిచ్చు గది తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. మహిళలు, చిన్నారుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు, ఇతర పని ప్రాంతాలలోనూ ఇలాంటి గదులు ఏర్పాటు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ డి.రాధా మాధవి, వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, సిడిపివోలు, డి సి పి ఓ పురుషోత్తం, అంగనవాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి జేసి ప్రకాష్ జైన్

## సమస్యలు లేని గ్రామంగా పెద్దగంజాంను తీర్చిదిద్దుతాం

## ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలి : అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం(పర్చూరు) మార్చి 24 : ముఖ్యమంత్రి చంద్రబాబు ఏప్రిల్ ఒకటవ తేదీ పెద్దగంజాం పర్యటన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ప్రకాష్ జైన్ తో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ పరిధి లోని కొత్తగొల్లపాలెం గ్రామంలో పర్యటిం చనున్న నేపథ్యంలో ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హెలిప్యాడ్ స్థలాన్ని అధికా రులతో కలిసి చూశారు. పెన్షన్ల పంపిణీ లబ్ధిదారుల వివరాలు సేకరించారు. గ్రామమ ంతా కలిగి గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తుల ముఖాముఖి సభ స్థలాన్ని పరిశీలించారు. అలాగే కార్యకర్తల ముఖాముఖి సభా వేదిక, అధికారుల తో సమీక్ష సమావేశం ప్రాంగణాన్ని పరిశీలిం చారు. అనంతరం గ్రామంలో రచ్చబండ వద్ద గ్రామ స్తులతో ముచ్చటించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఒకటో తేదీన గ్రామంలో పించన్ల పంపిణీ కార్యక్రమ ంలో పాల్గొని గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహిస్తారని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. సీఎం,అధినేత చంద్రబాబు పర్యటనను ప్రజల ంతా పండుగల నిర్వహించాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. సీఎం చంద్రబా బుకు అపూర్వ స్వాగతం పలకాలన్నారు. అధినేత రాకతో ఈ గ్రామ ఈ ప్రాంత రుపురేఖలు మారుతాయన్నారు. గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని వివరించారు. సమస్యలులేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామ ంలో 100% సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు, నివాస గృహాలు, రైతులకు అగ్రికల్చర్ కనెక్షన్లు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఇంటికి మంచినీటి కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. గతంలో ఇచ్చిన ఇళ్ల స్థలాల వారికి విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి కనెక్షన్లు ఇవ్వాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుబాట్లు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులు ఆదేశించారు. వారం రోజులపాటు అధికార యంత్రాంగం ఇక్కడే ఉండి ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు. సీఎం పర్యటన



విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టిసారించాలని జాయింట్ కలెక్టర్ అధికార యంత్రంగానే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీరాల బాపట్ల ఆర్డీవోలు చంద్రశేఖర్ గ్లోరియా, డీఎస్పీలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భార్యని చంపిన కేసులో భర్తకు జీవిత ఖైదు...

## నేరం జరిగిన 9 నెలల లోపే నిందితుడికి జైలు శిక్ష: 3 నెలలోపు ముగిసిన ట్రయల్

రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 24 : మహిళల పై అఘాయిత్యాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ హెచ్చరించారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 జూన్ 6 న జరిగిన హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.1600/- నగదు జరిమానా విధిస్తూ ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీ డి.రాములు సోమవారం తీర్పు వెలువరించారు. కేసు వివరాలను పరిశీలిస్తే బాపట్ల జిల్లా చిన్నగంజాం గ్రామం మరియు మండలంలోని మహా లక్ష్మి కాలనీ లో నివాసం ఉండే కత్తి శ్రీను (32 సం) కు తన భార్య అయిన కత్తి దుర్గ (30 సం) తో మనస్పర్ధలు ఉన్నాయి. అందువలన ఆమె తన భర్తతో విభేదించి తన పుట్టింటిలో తన తల్లి తండ్రులు మల్లవరపు అంజయ్య, రాఘవమ్మ లతో కలిసి తన బిడ్డలతో నివసిస్తుంది. ఈ మనస్పర్ధలు మనసులో పెట్టుకొని 2024 జూన్ 6 న ఉదయం 11.00 గంటల సమయంలో కత్తి శ్రీను చెట్లు నరికే కత్తితో ఆమె ఉన్న ఇంటిలోకి ప్రవేశించాడు. ఆమెతో గొడవ పెట్టుకొని మేడమీద, భుజాల మీద కత్తితో దాడి చేశాడు. ఆమె తీవ్ర రక్త గాయాలతో అక్కడే చనిపోయినది. ఈ ఘటన పై మృతురాలు దుర్గ తల్లి మల్లవరపు రాఘవమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు చిన్నగంజాం పోలీస్ స్టేషన్ నందు ఎస్.ఐ ఎమ్. శ్రీనివాస రావు కేసు నమోదు చేశారు. అప్పటి ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాస రావు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు పంపారు. తదనంతరం దర్యాప్తు కొనసాగించిన ప్రస్తుత ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య భౌతిక సాక్షాదారాలను పరిశీలించి నిపుణులు ఇచ్చిన నివేదికను జతచేసి నేరం జరిగిన 6 నెలలలో దర్యాప్తు ముగించి సంబంధిత కోర్టులో 2024 సంవత్సరం డిసెంబర్ 27న అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు విచారణకు వచ్చిన అనంతరం బాపట్ల జిల్లా ఎస్పీ



తుషార్ డూడి ఐపీఎస్ మార్గదర్శకత్వంలో జిల్లా పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్ట్ లో సమయాను సారంగా హాజరు పరుస్తూ పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితులపై నేరనిరూపణ చేసినందున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి. వై.ప్రశాంతికుమారి ప్రాసిక్యూషన్ తరుపున వాదించి నిందితుడు కత్తి శ్రీను (32 సం) కు ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీ డి. రాములు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.1600/-లు నగదు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. నేరం జరిగిన 9 నెలలోనే అతి తక్కువ కాలంలో నిందితుడికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష పడే విధంగా చర్యలు తీసుకొని, సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాస రావు, ప్రస్తుత ఇంకొల్లు సీఐ రమణయ్య, చిన్నగంజాం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్.రమేష్, కోర్టు కానిస్టేబుల్స్ నాగేశ్వర రావు లను, కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ వై. శ్రీనివాసరావు లను బాపట్ల జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# లైన్స్ క్లబ్ 316-జి డిస్ట్రిక్ట్ సెకండ్ వైస్ గవర్నర్ గా ఆర్ వి సూర్యనారాయణ రాజు




ఆకివీడు. (రాయల్ జర్నలిజం)మార్చి 24: ఆదివారం ఏలూరు క్రాంతి కళ్యాణమండపంలో జరిగిన జిల్లాలో ప్రతిష్టాత్మకమైన లయన్స్ డిస్టిక్ సెకండ్ వైస్ గవర్నర్ గా ఆకివీడు కు చెందిన ఆరే సూర్యనారాయణ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆకివీడు లైన్స్ ఆడిటోరియంలో లైన్స్ క్లబ్ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆకివీడు లైన్స్ క్లబ్ వ్యవస్థాపకులు ప్రముఖ వైద్యులు ఎంవి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ దేశంలో లైన్స్ డిస్ట్రిక్ట్ సుమారు 80 ఉండగా అందులో లయన్316-జి డిస్టిక్ కు ప్రతి ఏటా ఎన్నికలు జరుగుతాయన్నారు. దానిలో భాగంగా ఆదివారం ఏలూరులో జరిగిన డిస్ట్రిక్ట్ సెకండ్ వైస్ గవర్నర్ గా ఆర్వి సూర్యనారాయణ రాజు ఏకగ్రీవంగా ఎన్నికలు అభినందనీయం అన్నారు. జిల్లాలో సెకండ్ వయసు డిస్ట్రిక్ట్ గవర్నర్, ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్, గవర్నర్లు ఉంటారని ముందుగా సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్, తరువాత ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అవుతారని, అనంతరం డిస్టిక్ గవర్నర్గా ఎంపిక అవుతారన్నారు. గత 20 ఏళ్లుగా ప్రెసిడెంట్ గా, జోన్ చైర్ పర్సన్ గా, రీజియన్ చైర్ పర్సన్ గా, అనేక పదవులు నిర్వహించిన ఆర్య సూర్యనారాయణ రాజుకు సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ రావటం సముచితమన్నారు. ఆదర్శ క్లబ్బు అధ్యక్షులు కాకర్ల రాజేశ్వరి మాట్లాడుతూ సూర్యనారాయణ రాజు చేసిన సేవలు గుర్తించి ఆయన్ని సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అన్నారు. సన్నిధి వెంకన్న మాట్లాడుతూ సుమారు యాభై సంవత్సరాలు చరిత్ర కలిగిన ఆకివీడు లైన్స్ క్లబ్ కు మొట్టమొదటిగా డాక్టర్ ఎం వి సూర్యనారాయణ రాజు గవర్నర్గా చేశారన్నారు. అనంతరం చిలురీరి కృష్ణంరాజు గవర్నర్గా చేశారని, మూడవసారిగా సూర్యనారాయణ రాజు గెలుపొందడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో నేరెళ్ల రామచంచయ్య,గోంట్ల కృష్ణమూర్తి, వివి కృష్ణంరాజు, జ్యోతి రెడ్డి, గుర్రం శ్రీనివాసరావు, శ్రీనివాసరాజు, బాబు, సుబ్రహ్మణ్యేశ్వర రావు, కొల్లిపాకుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సార్ మీకు దండాలు పెడతాం

## మా జీతభత్యాలు పెంచండి మహాప్రభో...

## ప్రైవేట్ ఏజెన్సీలు, ఇన్సూరెన్స్ లు వద్దు ప్రభుత్వమే ముద్దు

## వైద్యమిత్రాల శాంతియుత నిరసన...



కాకినాడ(రాయల్ జర్నలిజం)మార్చి 24: ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మిత్రా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడలో సోమవారం ఉదయం డిఎంహెచ్వో కార్యాలయం వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వనచర్ల వీరభద్రరావు ఆధ్వర్యంలో శాంతియుత నిరసన జరిగింది. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి బంగారు శ్రీ, ఈ నిరసనకు మద్దతు గా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. బంగారు శ్రీ ఈ విధంగా మాట్లాడుతూ జిల్లాలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో ఫీల్డ్ ఉద్యోగులమైన మేము సుమారు 17 సంవత్సరాలుగా ఆరోగ్య మిత్రలుగా పని చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలని శాంతియుత నిరసన తెలియజేస్తున్నామని, సీఎం సార్ మీకు దండాలు పెడతాం పెరుగుతున్న అధిక ధరలకు అనుగుణంగా మా జీతాలు పెంచండి సార్ అని మోకాళ్లు వేసి చేతులు పైకెత్తి దండాలు పెట్టి నిరసన తెలియచేస్తూ మాకు ఉద్యోగ భద్రత కల్పించమని, కనీస వేతనాలు 35 వేల రూపాయలు మంజూరు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపచే యాలని, అనారోగ్యం కారణంగా, యాక్సిడెంట్ గా మృతి చెందిన వారికి 15 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ప్రైవేట్ ఏజెన్సీలు, ఇన్సూరెన్స్ లు వద్దు ప్రభుత్వమే ముద్దు అంటూ మా మిత్రులను ప్రభుత్వంలోనే కొనసాగించాలని ప్రభుత్వమే మాకు జీతాలు మంజూరు చేయాలని ఆరోగ్య మిత్రాల సమస్యలపై ప్రజా ప్రతినిధులు స్పందించాలని ఆమె అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్య మిత్రాలకు ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే రాయితీలన్నీ వారికి అమలు చేయాలని, సుమారు 17 సంవత్సరాల నుండి వైద్య మిత్రులు పనిచేస్తున్నారని, వారి సర్వీస్ స్కేల్ ని బట్టి జీతభత్యాలు పెంపుదల చేయాలని, వారిని తక్షణమే క్రమబద్ధీకరించాలని, వారి శాంతియుత నిరసన ప్రభుత్వం గుర్తించాలని, వారి సహనాన్ని పరీక్షించొద్దని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వారిని చర్చలకు పిలిచి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రసాదన్నారు, ఈ శాంతియుత నిరసన లో డిసి కి వినతిపత్రం అందజేశారని, అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిరుదు వీరబాబు, ఎండి కాజా మొహిద్దిన్, ఏ దుర్గాప్రసాద్, తులసీదేవి, కే సత్యవతి, యామిని కృష్ణ, అనిల్ కుమార్ ఉమ్మడి జిల్లా వ్యాప్త మిత్రులు అధిక స్థాయిలోపాల్గొన్నారు

# ఈనెల 27వ తేదీన ముఖ్యమంత్రి పోలవరం పర్యటన



**ఏలూరు/ పోలవరం,**)మార్చి 24: రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబా బునాయుడు ఈనెల 27వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పరిశీలన చేసేందుకు విచ్చేయుచున్న దృష్ట్యా ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సోమవారం ప్రాజెక్ట్ సైట్ లో పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ సమావేశపు హాలులో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ ఉదయం రాష్ట్ర ముఖ్యమ ంత్రివర్యులు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు పోలవరం విచ్చేస్తారని, ముఖ్యమంత్రి పర్యటనకు అధికారు లందరూ పటిష్టమైన ఏర్పాట్లు చేయాల న్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులలో డయాఫ్రమ్ వాల్, అప్పర్ కాఫర్ డాం, లోయర్ కాఫర్ డాం, గ్యాప్ 1, గాప్ 2 , వైబ్రో కంప్రెషన్, తదితర పనులను పరిశీలించే అవకాశం ఉందన్నారు. అనం తరం అధికారులతో సమీక్షిస్తార న్నారు. ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించే ప్రదేశాలలో పనుల ప్రగతి సూచించే విధంగా ఫోటో ఎగ్జిబి షన్ ఏర్పాటుచేసి, వివరాలు సీఎం కి తెలియజే యాలన్నారు. ఆయా ప్రదేశాలలో ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికా రులుగా నియమించడం జరుగు తుందని కలెక్టర్ చెప్పారు. ముఖ్య మంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేయాలనీ పోలీస్ అధికా రులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమ ంత్రిని కలిసేం దుకు వచ్చే శాసన సభ్యులు, ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయా లన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముఖ్యమం త్రివ ర్యులు పాల్గొనే ప్రదేశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ఓ.ఆర్. ఎస్. ప్యాకెట్లు, వడదెబ్బ నివారణకు సంబం ధించిన మందులు సిద్ధంగా ఉంచుకోవా లన్నారు. అంతకుముందు డయాఫ్రమ్ వాల్, అప్పర్ కాఫర్ డాం, లోయర్ కాఫర్ డాం, గ్యాప్ 1, గాప్ 2 , వైబ్రో కంప్రెషన్, తదితర పనులను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, అదనపు ఎస్పీ నక్కా సూర్య చంద్రరావు, ఆర్డీఓ రమణ, పోలవరం ప్రాజెక్ట్ సూపెరింటెండెంటింగ్ ఇంజనీర్ రెడ్డి రామచంద్రరావు, డిఈ డి.శ్రీనివాస్, సిఐ బాల్ సురేష్ బాబు, ఎస్ఐ పవన్ కుమార్, పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# నల్లమల బాటలన్నీ మల్లన్న సన్నిధి వైపే.. ఉగాది సందర్భంగా కన్నడ భక్తుల పాదయాత్ర

అమరావతి : నంద్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు ఈనెల 27 నుంచి 31 వరకు వైభవంగా జరగనున్నాయి ఈ నేపథ్యంలో దేవాదిదేవుడిని తనివితీరా దర్శించుకునేందుకు నల్లమల అడవి మార్గం గుండా కాలినడకన పాదయాత్రగా కన్నడ భక్తులు వేలాది తరలివస్తున్నారు. నల్లమల అంతా ఓంకారనాదంతో ప్రతిధ్వనిస్తోంది. ఉగాది పర్వదినం సమీపిస్తుండటంతో శ్రీ గిరి మల్లయ్యను ధ్యాన మల్లన్న తండ్రి అదుకో అంటూ ఆర్తితో పిలుస్తూ శ్రీగిరి కొండకు చేరుకుంటున్నారు. నల్లమల అరణ్యం గుండా కాలినడకన వస్తున్న వారికి దేవస్థానం పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించింది. ఆత్మకూరు సమీపంలోని వెంకటాపురం గ్రామం వద్ద మంచినీటి సౌకర్యం గతం కంటే బాగుందని అయితే అటవీ మార్గం మధ్యలో కొద్దిగా ఇబ్బంది ఉన్న ఏర్పాట్లు బాగున్నాయని కన్నడ భక్తులంటున్నారు. నల్లమల బాటలన్నీ మల్లన్న సన్నిధి వైపే కన్నడ భక్తుల భజనలతో మార్మోగుతున్న శ్రీశైలం మరోపక్క వైద్య సదుపాయాలు బాగున్నాయని అడవి మార్గంలో బీమకొలను మీదుగా కొండెక్కి కన్నడిగులు పాదయాత్రగా నడుచుకుంటూ వస్తున్న నేపద్యంలో దేవస్థానం అధికారులు లక్షలు ఖర్చుపెట్టి కాలినడకన నల్లమల నుంచి వచ్చే కన్నడ భక్తులకు వైద్య సౌకర్యాలు కల్పించారు. పాదయాత్ర భక్తుల కోసం అడవిమార్గంలో రాళ్లు రప్పలు లేకుండా కాలినడకన వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి వెంట ట్రాక్టర్లతో నీరు చల్లుతున్నారు. భక్తులకు మార్గమధ్యలో దేవస్థానం సహకారంతో స్వచ్ఛంద సేవకర్తలతో అన్నదాన ఏర్పాటు చేశారు. కన్నడ భక్తులు శ్రీశైలం శ్రీ భ్రమరాంబికాదేవిని తమ ఇంటి ఆడపడుచుగా భావించి ఆడప డుచును తనివితీరా చూసేందుకు ఎండను సైతం లెక్కచేయ కుండా మండుటెండలో ఎంతో భక్తి శ్రద్ధలతో వెంకటాపురం నుంచి దట్టమైన అటవీప్రాంతంలో సుమారు 40 కిలోమీటర్లు నడుచుకుంటున్న వస్తున్నారు. పాదయాత్రగా వస్తున్న కన్నడ భక్తుల కోసం పలువురు దాతలు మజ్జిగ, పండ్లు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భక్తుల సౌకర్యాలపై దేవస్థానం ఈవో శ్రీనివాస



..రావు ప్రత్యేక దృష్టి పెట్టడం సంతోషంగా ఉందని పలువురు కన్నడ భక్తులు తెలిపారు.

## ఏపీలో వారందరికి పింఛన్ డబ్బులు బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తారు.. కారణం ఏంటంటే!



అమరావతి : ఏపీ ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్‌లను పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇకపై వారికి మాత్రం పింఛన్ డబ్బుల్ని బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకుంటున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ దివ్యాంగుల కోటాలో పింఛన్లు తీసుకుంటున్న విద్యార్థులు డబ్బులు తీసుకోవడానికి ఇబ్బందిపడుతున్నారు. అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని అమలు చేయబోతోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పింఛన్ తీసుకునేవారికి ఇబ్బంది లేకుండా మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల కోటాలో పింఛన్లు తీసుకుంటున్న విద్యార్థులకు తీపికబురు చెప్పింది. ఇకపై వారికి పింఛన్ డబ్బులు నేరుగా వారి బ్యాంకు అకౌంట్‌లోకి (డీబీటీ) సొమ్ము జమ చేయనుంది. ఇవాళ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో నిర్ణయంత తీసుకుంటారు. ఈ కొత్త విధానం నివాస ప్రాంతానికి దూరంగా హాస్టల్స్, గురుకులాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులకు అమలు చేస్తారు. ప్రతినెలా పింఛను డబ్బు తీసుకునేందుకు ఈ విద్యార్థులు తమ సొంత ఊరికి రావాల్సి వస్తోంది. ఇదంతా వ్యయప్రయాసకు సంబంధించింది కాబట్టి.. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం వారి బ్యాంక్ అకౌంట్‌లలోనే పింఛన్ డబ్బులు జమ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్, గురుకులాల్లో చదువుకుంటూ పింఛను తీసుకుంటున్న 10 వేల మంది విద్యార్థులకు ఊరట ఇచ్చే అంశం.మరోవైపు 60 ఏళ్లు నిండిన వృద్ధులకు గుర్తింపుగా ఉండే సీనియర్ సిటిజన్ కార్డుకు సంబంధించి కూడా మరో నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సేవలు పొందేందుకు ఈ కార్డును జారీ చేస్తుండగా.. దీనిని ఇకపై రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్‌గా అందించనుంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ డిజిటల్ కార్డు అందించేలా కొత్తగా సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. రాబోయే రోజుల్లో మీసేవ, ఇంటర్‌నెట్ కేంద్రాలతో పాటుగా టెక్నాలజీపై అవగాహన ఉన్నవారు మొబైల్ ఫోన్‌లోనూ ఈ కార్డుల్ని పొందేలా అవకాశం దక్కనుంది. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగే సీనియర్ సిటిజన్ కౌన్సిల్, స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ డిజెబులిటీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు. అలాగే రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే వృద్ధాశ్రమాలపై కూడా కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఈ ఏడాది అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం, ఏలూరు జిల్లాల్లో కొత్తగా వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. అలాగే వృద్ధులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రభుత్వ ఆర్థిక సాయంతో నడిచే ఆసుపత్రుల్లోనూ మెరుగైన చికిత్స అందించేందుకు ప్రత్యేక బెడ్ల ఏర్పాటుపై కూడా నేటి సమావేశంలో చర్చిస్తారు.మరోవైపు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏప్రిల్ ఒకటో తేదీన బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఆ రోజు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు సీఎం పర్యటనను అధికారులు ఖరారు చేశారు. ఏప్రిల్ 1న చినగంజాం మండలం పెదగంజాం పరిధిలో ఉన్న గొల్లపల్లిలో నిర్వహించే పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. ప్రతి నెలా నిర్వహించినట్లుగానే ముందుగా ఇద్దరు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి.. పింఛన్లు అందజేస్తారు, వారితో ముచ్చటిస్తారు. అనంతరం అదే ఊరిలో నిర్వహించే ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీ కేడర్‌తో సమావేశం అవుతారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతోనూ సమావేశమై జిల్లా అభివృద్ధిపై సమీక్ష చేస్తారని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళి తెలిపారు.

## హైదరాబాద్ నుంచి కేవలం 120 కిలోమీటర్లు వెళ్లండి.. అక్కడ అంతా అద్భుతమే..



హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పరిధిలోని హనుమంతరావు పేటలో గత 100 ఏళ్ల క్రితం కట్టిన ఇళ్లే చాలా వరకు కనిపిస్తాయి. ఆ కట్టడాలు కూడా పూర్తిగా చెక్కు చెదరకుండా ఉన్నాయి. అయితే ప్రస్తుతం కడుతున్న ఇళ్లు కావచ్చు.. బ్రిడ్జిలు కావచ్చు.. కట్టిన కొన్ని సంవత్సరాల్లోనే శిథిలావస్థకు చేరుతున్నాయి. అయితే ఇక్కడ ఇళ్లు మాత్రం చెక్కు చెదరకుండా ఉండటమే కాదు.. ఎండాకాలంలో చల్లగా.. వానా కాలంలో వెచ్చగా ఉంటాయి. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకోండి .ప్రస్తుతం ఇటుకలతో ఇళ్లు నిర్మించుకుంటున్నాం.. కానీ.. ఆ రోజుల్లో కొండరాళ్లతో నిర్మించుకునే వారు. వాటిని తొలిచి చదును చేసి పూర్తిగా ఒక దానిపై ఒకటి పేర్చుకుంటూ డంకు సున్నం.. అలాగే గానుగ తిప్పగా వచ్చిన మిశ్రమంతో మాత్రమే వీటిని తయారు చేసేవారు. అప్పట్లోనే అధునాతన టెక్నాలజీ తో నిర్మిస్తున్నటువంటి ఈ కట్టడాలు ఇప్పటివరకు కూడా ఎలాంటి చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఆనాడు శత్రు సైన్యం కూడా దాడి చేయలేని విధంగా.. కట్టడాలను అప్పటి మేస్త్రులు నిర్మించారు.అప్పుడు ఇటుకలు అనేవి ఉండేవి కావు. కొండలు, కొండ రాళ్లు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రాళ్లనైతే తీసుకొచ్చి ఈ గృహాలు ఏర్పాటు చేసుకున్నారు. అలాంటి కట్టడాలు చూడాలంటే.. సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ పరిధి హన్మంతరావుపేట గ్రామానికి వెళ్లాల్సిందే. అక్కడ గ్రామస్థులు కొంత మంది మాట్లాడుతూ.. 40 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లు చాలా వరకు శిథిలావస్థకు వచ్చాయని.. ఇంకొన్ని ఇళ్లు అసలే కూలిపోయాయని చెప్పుకొచ్చారు. కానీ.. 100 ఏళ్ల క్రితం కట్టిన ఇళ్లు మాత్రం చెక్కు చెదరకుండా.. ఉన్నాయని అంటున్నారు. ఆనాడు వాటిని డంకు సున్నం, రాళ్లు వాడటంతో ఈ బలమైన కట్టడాలకు కారణం అని వారు చెబుతున్నారు.మరో విషయం ఏంటంటే.. ఇక్కడ ఎండాకాలంలో చల్లగా, వానాకాలంలో వెచ్చగా ఉండటం ఈ ఇళ్ల ప్రత్యేకత. అయితే ఇక్కడ కొన్ని ఇళ్లకు పైకప్పులు విరిగిపోవడంతో.. ఇంటి యజమానులు మరమ్మతులు చేసుకుంటున్నారు. కానీ వాటిని పూర్తిగా కూలగొట్టడం మాత్రం చేయడం లేదు. ఎందుకంటే ఆ నాటి కట్టడాలను ప్రస్తుత తరంవారికి అర్థంకావు.. ఆ కట్టడాల్లో ఉన్న గట్టితనం ఇప్పుడు నిర్మిస్తున్న ఇళ్లకు ఉండటం లేదు.

హైదరాబాద్ నుంచి కేవలం 120 కిలోమీటర్లు.. దీని కోసం కూడా ఎలాంటి సిమెంట్, ఇటుకలను వాడటం లేదు. వీటికి కేవలం టేకు, వేప కలపతో పాటు.. జిగురుగా ఉన్న నల్లమట్టిని మాత్రమే ఉపయోగించి పైకప్పులకు మరమ్మతులు చేస్తున్నారు. అప్పట్లో కొండరాళ్లతోనే రెండు అంతస్తుల భవనాలను నిర్మించారు. వాటి బరువు దాదాపు 20 నుంచి 50 కిలోలు ఉండేవి. వాటిని ఎత్తడానికి ఎటువంటి యంత్రాలను ఉపయోగించలేదు.. కేవలం మనుషులు మాత్రమే వాటిని ఎత్తుకు వెళ్లేవారని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే వాటిని చూసేందుకు చాలా మంది ఇప్పటి తరం వారు ఆసక్తిని కనబర్చుతున్నట్లు ఆ గ్రామస్తులు తెలిపారు. అయితే ఈ గ్రామానికి రావాలంటే.. హైదరాబాద్ నుంచి 120 కిలోమీటర్ల దూరం ఉంటుంది. వేసవి సెలవుల్లో ప్లాన్ చేసుకోండి మరి.

## తెలంగాణ బీజేపీ చీఫ్ రేసులో ఉన్నది వీరేనా..? హుటాహుటిన ఢిల్లీకి కిషన్ రెడ్డి..



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ ఇప్పుడు ఫుల్ జోష్ మీద ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగుతోంది. ఇటీవల జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 స్థానాలకుగానూ 2 సీట్లును గెలుచుకుని తమ రాజకీయ బలాన్ని మరింతగా పెంచుకుంది. ఈ క్రమంలోనే చాలాకాలంగా పెండింగ్‌లో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి నియమాకాన్ని కూడా పూర్తి చేసి మరింత దూకుడుగా తెలంగాణ రాజకీయాల్లో దూసుకుపోవాలని కమలనాథులు కసరత్తు చేస్తున్నారు.

హుటాహుటిన ఢిల్లీకి కిషన్ రెడ్డి

ప్రస్తుతం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి.. కేంద్రమంత్రిగానూ కొనసాగుతున్నారు. దీంతో ఆయన స్థానంలో కొత్తవారికి బాధ్యతలు అప్పగించాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. అయితే వివిధ కారణాల వల్ల ఈ ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. కానీ కొత్త అధ్యక్షుడిని ప్రకటించే సమయం దగ్గరపడిందని.. అతి త్వరలోనే దీనిపై ప్రకటన రావొచ్చనే చర్చ బీజేపీ వర్గాల్లో జరుగుతోంది. తాజాగా హైదరాబాద్ నుంచి హుటాహుటిన ఢిల్లీకి చేరుకున్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఆయన ఈ అంశంపైనే పార్టీ పెద్దలతో చర్చిస్తారని.. కిషన్ రెడ్డితో చర్చించిన తరువాత కొత్త అధ్యక్షుడి ఎంపికపై ప్రకటన రావొచ్చనే ప్రచారం సాగుతోంది.

అనేక అంశాలు పరిగణనలోకి తీసుకుని కొత్త చీఫ్ ఎంపిక

తెలంగాణ బీజేపీ కొత్త బాస్ ఎంపికపై ఇప్పటికే పలు దఫాలుగా నేతల అభిప్రాయాలను సేకరించింది బీజేపీ నాయకత్వం. రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తిగా ఉన్న బీజేపీని మరింత దూసుకెళ్లేలా కొత్త నాయకత్వం ఎంపిక ఉండాలని అధిష్టానం భావిస్తోంది. అదే సమయంలో పార్టీ కొత్త అధ్యక్షుడి ఎంపిక విషయంలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రాంతాలు, సామాజిక సమీకరణాలు వంటి అంశాలను లెక్కలోకి తీసుకుంటూనే.. రాష్ట్రంలోని నేతలందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్లే విధంగా ఉండే నాయకుడికి కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. క్లారిటీ ఇచ్చిన బండి సంజయ్ బండి సంజయ్, ఈటల రాజేందర్, డీకే అరుణ వంటి నేతల పేర్లు అధ్యక్ష రేసులో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. అయితే తాను పార్టీ అధ్యక్ష రేసులో లేనని బండి సంజయ్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ అంశంలో పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని ఈటల రాజేందర్ చెబుతూ వస్తున్నారు. ఈసారి తెలంగాణలో కచ్చితంగా అధికారంలోకి రావాలని బీజేపీ భావిస్తోంది. పరిస్థితులు కూడా అందుకు అనుకూలంగా ఉన్నాయని.. వాటిని మరింత మెరుగుపరిచేలా కొత్త అధ్యక్షుడి ఎంపిక ఉండాలని కసరత్తు చేస్తోంది. అయితే కేవలం కొత్త అధ్యక్షుడి ఎంపికతో పార్టీ నాయకత్వం సరిపెడుతుందా ? పార్టీలో మరిన్ని మార్పులు చేర్పులు ఉంటాయా ? అనే అంశం కూడా ఆసక్తిరేపుతోంది.

రేసులో ఉన్నది వీరేనా..

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రేసులో ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణతో పాటు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పేరు షార్ట్ లిస్ట్ అయినట్టు సమాచారం.. అయితే.. రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికల పరిశీలకురాలుగా ఉన్న శోభా కరంద్లాజే ఇప్పటికే రాష్ట్ర నేతల నుంచి అభిప్రాయాన్ని తీసుకుని అధిష్టానానికి రిపోర్ట్ ఇచ్చారు..

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఇదేం బాధరా నాయన.. గుక్కెడు నీటి కోసం కిలోమీటర్లు నడవాలా..?

అమరావతి : వేసవి వస్తుందంటేనే మన్యం జిల్లాలో పలు గ్రామాల గిరిజనులు వణికిపోతున్నారు. ఇంకా నిండు వేసవి ప్రారంభం కాక ముందే జిల్లాలో గిరిజనులకు త్రాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. నీటి ఎద్దడితో పలు గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. కిలోమీటర్ల మేర కాలినడకన వెళ్లి ఊట బావులను ఆశ్రయిస్తున్నారు గిరిజనులు. గుక్కెడు నీరు ఇప్పించండి మహాప్రభో అని అధికారులను వేడుకుంటున్న ఫలితం మాత్రం లేదు.సాధారణ రోజుల్లో కొంతవరకు నీటి సమస్య లేకపోయినా ఎండాకాలం వచ్చిందంటే ఇక్కడ నీటి సమస్య తాండవిస్తుంది. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని దశాబ్దాలుగా స్థానిక గిరిజనులు ప్రభుత్వాలను వేడుకుంటున్నా నేటికీ ఆ సమస్య పలు గ్రామాలకు తీరడం లేదు. కనీస మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, విద్య, వైద్యం, రహదారి వంటి సదుపాయాలు కల్పించాలని గిరిజన సంఘ నాయకులు అనేక ఉద్యమాలు చేసినా ఎలాంటి ప్రయోజనం ఉండటం లేదు.ముఖ్యంగా గిరిశిఖర గ్రామాల్లో ఈ పరిస్థితి మరింత దుర్భరంగా ఉంటుంది. త్రాగునీరు లేక అల్లాడి పోతుంటారు గిరిజనులు. రోజువారీ కూలీ చేసుకొని జీవించే గిరిజనులు సైతం తమ పనులన్నీ పక్కనపెట్టి కిలోమీటర్ల కొద్దీ కాలినడకన వెళ్లి ఊట బావులు, చలమలు లేక గెడ్డ నీటిని బిందెలతో తీసుకురావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇంటిల్లిపాది వెళ్లి కిలోమీటర్ల దూరం నడిచి నీరు తెచ్చుకున్నప్పటికి శుభ్రమైన నీరు దొరక్క అవస్థలు పడాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. పాచిపెంట మండలానికి చెందిన కుమ్మరివలస గ్రామంలో నివాసం ఉంటున్న గిరిజనులు నీటి కోసం నానా పాట్లు పడుతున్నారు. మడ్డువలస రిజర్వాయర్ నిర్వాసిత గ్రామమైన ఇక్కడ గత సంవత్సరంలో బోరు రిపేర్ అయ్యింది. అయితే అధికారులు ఆ బోరు మరమ్మత్తు చేయకపోవడంతో అప్పటి నుండి నీటి కోసం ఇబ్బంది పడుతూనే ఉన్నారు గ్రామస్తులు. రెండు కిలోమీటర్ల మేర కాలినడకన వెళ్లి బిందెలతో నీరు తెచ్చుకుంటున్నారు. అలా తెచ్చిన నీరు కూడా చాలక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



తమ సమస్య పరిష్కరించాలని జిల్లా అధికారులను కలిసి ఎన్నిసార్లు విన్నవించుకున్నా ప్రయోజనం లేదు.అయితే గిరిజనులు ఊట బావులు, చలమల నీటిని ఆశ్రయించడం వల్ల అనారోగ్యం బారిన పడుతున్న సందర్భాలు ఉన్నాయి. ఎండాకాలం కావడంతో అవి కూడా గణనీయంగా ఇంకిపోయి అడుగంటి అపరిశుభ్రంగా మారుతున్నాయి. అయినా తప్పనిసరి పరిస్థితుల్లో ఆ అపరిశుభ్ర నీటినే వాడి రోగాల బారిన పడుతున్నారు. అంతేకాకుండా మరోవైపు చలమల వద్ద తిష్ట వేసుండే దోమలు కూడా విజృంభిస్తున్నాయి. నీటి కోసం గిరిజనులు చలమల వద్దకు వెళ్లగానే అక్కడ ఉన్న దోమలు దండెత్తుతున్నాయి. అలా దోమల దోమకాటుకు గురై మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాల బారిన పడుతున్నారు. ఏజెన్సీలో గుక్కెడు నీరు దొరక్క అనేక రకాల అవస్థలు పడుతూ కాలం వెళ్లదీస్తున్నారు మన్యం వాసులు. ఇప్పటికైనా ఏజెన్సీలో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు గిరిజనులు.

# అయినవాళ్లే వద్దని వీధిలోకి నెట్టేస్తే.. చేరదీసిన ఖాకీలు.. ఏం జరిగిందంటే..?



అమరావతి :అసలే ఎండాకాలం.. ఆపై మిట్టమధ్యాహ్నం.. సూరీడు సుర్రుమంటూ నడినెత్తిమీద నాట్యమాడుతున్నాడు. జనం హడావిడిగా జీవిత పరుగుపందెంలో గమ్యాలకు చేరుకునేందుకు చుట్టుపక్కల ఏం జరిగినా తమకు సంబంధం లేనట్టు అటూ ఇటూ పరిగెడుతున్నారు. వీరిందరి మధ్య సమాజంతో సంబంధం లేని, ఎవరికీ పట్టని ఓ వృద్ధుడు ఫ్లైఓవర్ బ్రిడ్జికింద దీనంగా పడి ఉన్నాడు. వారం రోజులుగా అన్నపానీయాలు లేవు. స్నానం చేసి ఎన్నాళ్లయిందో..! ఎండవేడికి తట్టుకోలేక ముడుచుకుని, పడుకుని ఆపసోపాలు పడుతున్నాడు. ఆ పెద్దాయన దీనస్థితిని చూసి అటుగా వెళుతున్న ఓ ముగ్గురు మనుషులు చలించిపోయారు.అవును వాళ్ళు నిజంగా మనుషులే, మానవత్వం నిండుగా ఉన్న మట్టిమనుషులు. చేసేది ఖాకీ ఉద్యోగమైనా మానవత్వపు పరిమణాలు వెదజల్లుతున్న తమ మనసుల్ని పిండేసే దృశ్యాన్ని చూసి చలించిపోయారు. మనుషులు కాబట్టే చలించారు. వెంటనే తమలోని మనిషిని మేల్కొలిపి అనాథలా నడిరోడ్డు పక్కన పడి ఉన్న ఆ పెద్దాయన గురించి ఆరా తీశారు. చేరదీసి సపర్యలు చేశారు.ఒంగోలులోని పోలీస్ జిల్లా కార్యాలయం సమీపంలోని ఫ్లైఓవర్ కింద ఒంటరిగా ఎందుకున్నావని ప్రశ్నించారు. వారం రోజుల క్రితం తనను తన బంధువులే తీసుకొచ్చి ఇక్కడ వదిలేసి వెళ్ళిపోయారని, వృద్ధాప్యం కారణంగా తాను వారికి భారం అయినట్టు కన్నీళ్ళు పెట్టుకున్నారు. అన్నం తిని రోజులైందని గద్గద స్వరంతో తెలిపారు. ఆ పెద్దాయన దీనస్థితిని చూసి చలించిపోయిన ఆ ముగ్గురు మనుషులు వెంటనే ఆయనకు సపర్యలు చేశారు. ఎండ వేడిమి నుంచి ఉపసమనం కల్పించేందుకు తామే ఆయనకు బిడ్డలయ్యారు. చక్కగా తలారా స్నానం చేయించారు. ఒళ్లంతా తుడిచారు. కొత్త బట్టలు తొడిగారు. చక్కగా పక్క సిద్ధం చేసి కూర్చోబెట్టారు. అన్నం తిని ఎన్నాళ్ళయిందోనన్న ఆతృతతో ఆయనకు భోజనం పెట్టారు. ఆ ముగ్గురు మనుషుల్లో ఓ అమ్మ కూడా ఉంది. వయసులో చిన్నదైనా ఆ పెద్దాయనకు అమ్మలా కొసరి కొసరి అన్నం పెట్టి ఆకలి బాధ తీర్చింది.సపర్యలు పూర్తయిన తరువాత ఆ పెద్దాయన పూర్తి వివరాలు సేకరించారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం ఆ పెద్దాయన పేరు వెంకటేశ్వరరెడ్డి, ఊరు ప్రకాశం జిల్లాలోని పమిడిపాడు. అతని బంధువులు వారం క్రితం బైక్ పై తీసుకొచ్చి అక్కడ వదిలేసి వెళ్ళిపోయినట్టు తెలుసుకున్నారు. ఆయనకు సంబంధించిన బంధువుల కోసం ఆరా తీస్తున్నారు.

**మానవత్వం చాటుకున్న ఆ ముగ్గురు ఎవరు..?**

మానవత్వం పరిమళించిన ఆ ముగ్గురు మనుషులు ఎవరో కాదు.. ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయం ప్రధాన గేటు దగ్గర డ్యూటీలో ఉన్న కానిస్టేబుళ్ళు. వీరిలో హెడ్ కానిస్టేబుల్ అక్బర్ సాహెబ్, కానిస్టేబుల్ యోగి నారాయణ, మహిళా హోంగార్డు ఝాన్సీ ఉన్నారు. పైన ఖాకీ దుస్తులు, లోపల మానవత్వం పరిమళించిన మంచి మనుషులు.. ఒంగోలు నడిరోడ్డుపై వేలమంది అటూ ఇటూ ప్రయాణిస్తున్నా, ఎవరికీ పట్టని అనాథలా పడి ఉన్న ఆ పెద్దాయన గురించి శ్రద్ధ తీసుకుని సపర్యలు చేసిన ఆ ముగ్గురు మనుషులకు శాల్యూట్ చేయాల్సిందే..!

# ఇరకాటంలో 'దోస్త్' ఆన్‌లైన్ వ్యవస్థ.. కన్వీనర్ నియామకం ఇంకెప్పుడో?



హైదరాబాద్ : యేటా డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహించే ఏకీకృత ఆన్‌లైన్ వ్యవస్థ 'దోస్త్' (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికే రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు పూర్తవగా ఇంతవరకూ దోస్త్ కన్వినర్ నియామకం చేపట్టకపోవడమే అందుకు కారణం. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిగ్రీ కళాశాలలను ఒకే గొడుగు కిందకు తెచ్చేందుకు ప్రవేశపెట్టిందే 'దోస్త్'. దీనిపై మొదట్నుంచీ ఉన్నత విద్యా మండలిలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఈ విధానం లోపభూయిష్టంగా ఉందని కొందరు ఉన్నతాధికారులు బాహాటంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలో ఇందులో మార్పులు తేవాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో భాగంగా ఈ విధానం ఎత్తివేస్తే బాగుంటుందనే వాదనలూ లేకపోలేదు. ఇప్పటి వరకు కన్వినర్‌ను నియమించకపోవడంపై మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. దోస్త్‌లో కొన్ని మార్పులు అవసరమని, ప్రభుత్వ నిర్ణయం మేరకు వ్యవహరిస్తామని అన్నారు.'దోస్త్'ను 2016-17 విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. ఈ విధానంలో ఒకే ఒక్క దరఖాస్తుతో రాష్ట్రంలోని ఏ కాలేజీలోనైనా మెరిట్ ప్రకారం డిగ్రీలో ప్రవేశం పొందేందుకు అవకాశం ఉంది. అయితే గతంలో ప్రతి కాలేజీకి విడివిడిగా దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. దరఖాస్తు ఫీజు కూడా విడివిడిగానే చెల్లించాలి. కానీ 'దోస్త్' అమల్లోకి వచ్చిన తర్వాత కేవలం రూ. 200 ఫీజుతో అన్ని కాలేజీలకు ఒకేసారి అప్లై చేసుకునే వెసులుబాటు లభించింది. ఆన్‌లైన్ పోర్టల్‌తో పాటు మొబైల్ యాప్ కూడా అందుబాటులోకి తెచ్చారు. దీంతో విద్యార్థులు సులభంగా, తక్కువ ఖర్చుతో డిగ్రీ ప్రవేశాలు పొందే అవకాశం చిక్కింది. అయితే ఇది పూర్తిగా ఆన్‌లైన్ వ్యవస్థ కావడంతో మారుమూల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవగాహన లేమివల్ల దరఖాస్తులు నింపడంలో పొరపాట్లు దొర్లుతున్నాయి. అంతేకాకంఉడా మెరిట్ ప్రకారం సీట్ల కేటాయింపు ఉండటంతో విద్యార్థులు కొందరికి దూరంగా ఉన్న కాలేజీల్లో సీట్లు వస్తున్నాయి. దీంతో సీటు వచ్చినా విద్యార్థులు చేరడం లేదు. ఇంకోవైపు ప్రైవేటు కాలేజీలు ముందే విద్యార్థుల చేత తమ కాలేజీలో చేరేలా ప్రాధాన్యత ఆప్షన్లు పెట్టిస్తున్నాయి. ఈ కారణాల వల్ల 'దోస్త్'ప్రవేశాల ప్రక్రియను పలు దఫాలుగా నిర్వహిస్తున్నారు. దీంతో అకడమిక్ సంవత్సరం చాలా ఆలస్యమవుతోంది. రాష్ట్రంలో ప్రతి ఏటా సగటున 3.90 లక్షల మంది ఇంటర్ పాసవుతున్నారు. వీరిలో 45 శాతం మంది మాత్రమే డిగ్రీ కోర్సుల్లో చేరుతున్నారు. కానీ రాష్ట్రంలో 1,055 కాలేజీల్లో 4.62 లక్షల డిగ్రీ సీట్లున్నాయి. ఇంటర్ ఉత్తీర్ణులంతా డిగ్రీలో చేరినా ఇంకా 70 వేలకుపైగా సీట్లు మిగిలిపోతున్నాయి. 416 గ్రామీణ కాలేజీల్లో ప్రవేశాలు 30 శాతం మించడం లేదు. వంద కాలేజీల్లో కొన్ని బ్రాంచీల్లో జీరో అడ్మిషన్లు నమోదవుతున్నాయి. 'దోస్త్'జాబితాలో ఉన్న కాలేజీల్లో డిగ్రీకి రూ.5 వేల నుంచి రూ.12 వేల వరకు ఫీజులుంటే.. అందులో లేని 60 కాలేజీలు మాత్రం రూ.1.25 లక్షల వరకు ఫీజులు గుంజుతున్నారు. ఈ నేపథ్యంలోనే నాణ్యత లేని కాలేజీల్లో గత ఏడాది లక్షకుపైగా సీట్లు తగ్గించారు. దీంతో 'దోస్త్'ఎత్తివేయాలని, ఫీజులు, ప్రవేశాలపై తమకు స్వేచ్ఛ ఇవ్వాలని ప్రైవేటు కాలేజీలు గగ్గోలు పెడుతున్నాయి. దీంతో ప్రభుత్వం 'దోస్త్' ఎత్తివేయడమా లేదంటే ఆన్‌లైన్ విధానం కొనసాగించి అవసరమైన మార్పులు చేయడమా అనే కోణంలో ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.

# కల్తీతో శాల్తీలు లేస్తాయ్ జాగ్రత్త



హైదరాబాద్: మూసీ ఒడ్డున మురికి పేస్ట్.. కల్తీ నూనెకు బ్రాండెడ్ సీల్స్.. మటన్ జోలికెళ్లారో మటాషే! ఇలాగైతే ఇంకేం తింటాం. ఏ ఆకులో అలములో తిని బతికేద్దామంటే.. కాంక్రీట్ జంగిల్‌లో అవి కూడా దొరికే పరిస్థితి లేదు. సొమ్ముపోయి దిమ్మ పట్టినట్లవుతోంది కల్తీ ప్రపంచంలో సామాన్యుడి పరిస్థితి. కల్తీ ఆహారపదార్థాలు, డూప్లికేట్ సరుకులకు అడ్డాగా మారుతోంది గ్రేటర్ హైదరాబాద్.మూసీ ఒడ్డున నడుస్తున్న మురికి వ్యవహారం గురించి మీకు చెప్పాలి. అల్లం, వెల్లుల్లి చచ్చులు పుచ్చులు తీసుకొచ్చి, అపరిశుభ్ర వాతావరణంలో చేతులతోనే పిసికేస్తే ఆ పేస్ట్‌నే మనం టేస్ట్‌కోసం వాడుతున్నాం. ఏదో ఒక లేబుల్ అంటించేసి ఆ ఛండాలాన్నే ప్యాకింగ్ చేసి అంటగడుతున్నారు వ్యాపారులు. అధికారులు పట్టుకున్నారు కాబట్టి పారబోశారు. ఎవరూ పట్టించుకోకపోతే అంతేసంగతులు. ఇలాంటి సంగతులు సిటీలోనే కాదు, సిటీ పొలిమేరల్లోనూ బోలెడన్ని. అందుకలదు ఇందులేదనే సందేహము వలదన్నట్లు ఎందెందు చూసినా కల్తీనే. ప్రజల ప్రాణాలకు హానికరమని తెలుసు. కానీ ఎవడెలా పోతేం మనకేంటి. అమ్మామా.. సొమ్ము చేసుకున్నామా చేతులు కడిగేసుకున్నామా అన్నట్లుంది కల్తీరాయుళ్ల దందా.ఓల్డ్‌సిటీలోని చాదర్‌ఘాట్ వినాయక్‌నగర్ కాలనీలో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ని కుటీర పరిశ్రమలా తయారు చేస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. ముందురోజే ఓల్డ్‌సిటీలో టన్నుల కొద్దీ కుళ్లిన మటన్‌ని సీజ్ చేశారు టాస్క్ ఫోర్స్ అధికారులు. నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ఘాటుతో వాంతి వచ్చినంత పనవుతుంటే తట్టుకోలేక స్థానికులిచ్చిన సమాచారంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టును మూసీలో పారబోయించారు.నార్త్ బ్యాచ్ దిగిపోయింది. జనం ఆరోగ్యాలను గుల్లచేయడమెలాగన్నదానిపై రీసెర్చ్ చేస్తోంది. చాదర్‌ఘాట్ అల్లం వెల్లుల్లి ఆ బ్యాచ్ పనే. మరోవైపు ఉత్తరాది రాష్ట్రాల నుంచి కుళ్లిన మాంసం కూడా వచ్చిపడుతోంది. మంగళహాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మటన్‌షాప్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మాంసాన్ని పోలీసులు గుర్తించారు. ఏకంగా నాలుగు నెలలనుంచి నిల్వచేసిన 12 క్వింటాళ్ల మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. హోటళ్లకు, పెళ్లిళ్లలాంటి శుభకార్యాలకు ఇలాంటి మాంసాన్ని హోల్‌సేల్‌లో అంటగట్టేస్తున్నారు. దుర్వాసన రాకుండా వెనిగర్ కలుపుతున్నారు.హోల్ సేల్ మార్కెట్ నుంచి చెడిపోయిన గొర్రె, మేక మాంసంతో పాటు నాసిరకం సరుకులను తక్కువ ధరకు కొనుగోలు చేసి హోటళ్లకు, ఫంక్షన్లకు సరఫరా చేసే ఓ కేంద్రంపై అధికారులు దాడులు జరిపారు. చార్మినార్ జోన్ వెటర్నరీ అధికారులతో కలిసి.. సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. రెండు క్వింటాళ్ల చెడిపోయిన మాంసాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.హైదరాబాద్ కేంద్రంగా నకిలీ, కల్తీ నూనెల దందా ఈమధ్యే బయటపడింది. మలక్ పేట గంజ్ లో పేరున్న కంపెనీల డిస్ట్రిబ్యూటర్ల పేరుతో జరుగుతున్న అక్రమాల గుట్టురట్టయింది. డ్రమ్ముల్లోని నూనెని వేరే నూనెలతో కలిపి 20 లీటర్ల క్యాన్లలో నింపేస్తున్నారు. వాటినే పేరున్న కంపెనీల బ్రాండ్ల సీల్స్‌తో అమ్ముకుని సొమ్ముచేసుకుంటున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి దాడులు నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు పేరున్న కంపెనీల కార్టన్లు, కంపెనీల లేబుళ్లను గుర్తించారు. భారీ మార్జిన్ మిగులుతోందని కొందరు వ్యాపారులు వీటిని ప్రోత్సహిస్తున్నారు.పరుగుల ప్రపంచంలో వండుకోలేని, ఇంటిదగ్గర టైంకి తినలేని వారి వీక్‌నెస్‌ని క్యాష్ చేసుకుంటున్నాయి కొన్ని హోటళ్లు, టిఫిన్‌సెంటర్లు. హోటల్స్, కేఫ్స్‌లో తనిఖీలు చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు నాణ్యతా ప్రమాణాలు ఏమాత్రం పాటించడం లేదని గుర్తించారు. గచ్చిబౌలి వరలక్ష్మి టిఫిన్స్, మాదాపూర్ క్షత్రియ ఫుడ్స్, తుర్కయంజాల్ హోటల్ తులిప్ గ్రాండ్‌లో తనిఖీలు చేపట్టారు. కిచెన్ పరిసరాలు ఎలుకలు, బొద్దింకల సంచారంతో అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. కుళ్లిన చికెన్, కాలంచెల్లిన సరుకులతో పాటు సింథటిక్ ఫుడ్ కలర్స్ వండి వారుస్తున్నాయి కొన్ని హోటళ్లు.కడుపు చించుకుంటే కాళ్లమీద పడేలా ఉందే తప్ప కల్తీలు, నకిలీలు మాత్రం ఆగడంలేదు. ఆ వస్తువూ ఈ వస్తువనే తేడా ఏం లేదు. డబ్బుపోసి రోగాలు కొనితెచ్చుకున్నట్లవుతోంది కస్టమర్ల పరిస్థితి. కఠినశిక్షల భయం ఉంటేతప్ప కల్తీరాయుళ్ల ఆటగట్టించడం అసాధ్యం.

# Nagpur Riots: House Of Key Accused Fahim Shamim Khan Likely To Be Demolished

Civic authorities are on Monday likely to demolish the illegal portions of a house of Fahim Khan, a key accused in the Nagpur violence who has been booked for sedition, after he failed to remove the unauthorised structure.Khan, a leader of the Minority Democratic Party (MDP), is among the over 100 persons arrested for the violence in Maharashtra's Nagpur city on March 17.A few days back, the Nagpur Municipal Corporation issued a notice to Khan, citing various lapses and lack of the building plan approval (for his house), sources said.The house, located at Sanjay Bagh Colony in Yashodhara Nagar area here, registered in the name of Khan's wife, they said.MDP city chief Khan is currently lodged in a jail. The violence erupted on March 17, after rumours spread that a 'chadar' with religious inscriptions had been burnt during protests led by the Vishwa Hindu Parishad (VHP) demanding the removal of Aurangzeb's tomb in Chhatrapati Sambhajinagar.The clashes resulted in widespread stone-pelting and arson across several parts of the city, leaving 33 police personnel, including three Deputy Commissioner of Police-rank officers, injured.Chief Minister Devendra Fadnavis on Saturday said the cost of properties damaged during the violence will be recovered from rioters and the failure to pay up would lead to the seizure and selling of their properties to recover losses."My government will not rest until those responsible for attacking the police are found and dealt with sternly," said Fadnavis, who also heads the Home Ministry.The CM said those who circulated inflammatory content would be charged as co-accused for their role in inciting violence.Fadnavis also said it was too early to comment on a foreign or Bangladeshi link to the riots as the probe was underway."However, the Malegaon connection can be seen (in violence) as one of the accused belongs to a political party from Malegaon who could be seen helping rioters," he said without taking the name of Fahim Khan, arrested for sedition.

# Maharashtra CM Fadnavis Demands Kunal Kamra's Apology Over 'Gaddar' Joke On DyCM Shinde: 'Low-Level Comedy'




Maharashtra Chief Minister Devendra Fadnavis has come out firmly in defence of his ally, Deputy Chief Minister Eknath Shinde, insisting that comedian Kunal Kamra should apologise for comments made about the Shiv Sena leader. These remarks incited party supporters to vandalise a Mumbai studio where the comedy performance was filmed.The Chief Minister stated that while he has no issue with comedy, disrespecting individuals crosses a line. "Such low-level comedy and disrespecting the Deputy Chief Minister is not right," he remarked.Responding to Kunal Kamra's "gaddar" (traitor) jibe at Eknath Shinde, Fadnavis retorted, "He should that Maharashtra people showed who is 'gaddar' (traitor) and who is not in the 2024 elections. People have decided to who has the legacy of Bal Thackeray."Stressing that Kamra should apologise, he added, "You cannot legitimise your fault by showing such Constitution. The Constitution gives us freedom but it is not absolute, you cannot encroach on others' freedom. There are limitations to it."Earlier, Deputy Chief Minister Ajit Pawar urged everyone to speak responsibly to avoid police intervention. "No one should go beyond the law and the Constitution. One should speak within limits. Differences of opinion may exist, but care must be taken to ensure that the police department does not have to intervene due to their statements," Pawar told reporters.Shiv Sena activists went on a rampage yesterday at The Habitat studio in Mumbai, protesting Kamra's remarks from a show recorded about a month ago. Footage showed party workers hurling chairs and smashing cameras, lights, and speakers at the venue.Kunal Kamra took aim at Eknath Shinde with a satirical rendition of 'Bholi Si Surat', a well-known song from the 1997 hit 'Dil To Pagal Hai'. He labelled the Shiv Sena leader a "gaddar" (traitor), referencing Shinde's 2022 rebellion against Uddhav Thackeray, which toppled Thackeray's government and fractured the party.Several FIRs have been lodged against the comedian, including one based on a complaint by minister Pratap Sarnaik.The Habitat, a popular spot for stand-up comedy events, has decided to close temporarily. In a statement on its official Instagram account, the studio announced it would shut down "till we figure out the best way to provide a platform for free expression without putting ourselves and our property in jeopardy"."We are shocked, worried and extremely broken by the recent acts of vandalism targeting us. Artists are solely responsible for their views and creative choices. We have never been involved in the content performed by any Artist, but the recent events have made us rethink about how we get blamed and targeted every time almost like we are a proxy for the performer," the statement read.The studio had previously made headlines for hosting the 'India's Got Latent' episode, during which YouTuber Ranveer Allahbadia caused a significant stir."We are shutting down till we figure out the best way to provide a platform for free expression without putting ourselves and our property in jeopardy. We invite all artists, audience and stakeholders to discuss and share their views freely and request your guidance so that we also respect the performers' rights," the studio added.The Shiv Sena's actions have drawn flak from its bitter rival, Shiv Sena (UBT), led by Uddhav Thackeray.MLA Aaditya Thackeray took a swipe at Shinde, saying, "only an insecure coward would react to a song by someone".He also raised concerns about the state's law and order situation. Sena (UBT) MP Priyanka Chaturvedi pointed out that Shinde wasn't explicitly named in Kamra's joke."Their vandalism shows that it hurt them and that there is truth in the joke. What kind of intolerance is this? If you don't like something, file a police complaint," she said.State minister Pratap Sarnaik, who filed a complaint, clarified that while he's a minister and doesn't condone vandalism, "objectionable remarks were made against our leader. If our leader is targeted, we won't spare anyone." He also claimed the studio hosting the event was "illegal".Shiv Sena leader Milind Deora hit back at the opposition, arguing that mocking Shinde-a "self-made leader"-smacks of "classist arrogance". "India is rejecting entitled monarchs & their bootlicking ecosystem that pretends to champion meritocracy & democracy."

# Bihar Polls 2025: NDA Banks on Migrant Vote Bank to Secure Victory



Bihar Polls 2025: With just eight months left for the Bihar assembly elections, political parties are ramping up efforts to woo voters. While the Rashtriya Janata Dal (RJD) and Prashant Kishor's Jan Suraaj are actively working on the ground, the National Democratic Alliance (NDA) faces a tough challenge this time. The NDA has set an ambitious target of winning over 200 of the 243 seats, while the RJD is confident of securing power on its own.Beyond Bihar's traditional caste dynamics, the NDA is now focusing on migrant voters to gain an edge. Union Minister of State for Coal and Mines Satish Chandra Dubey stated on Sunday that the NDA government is making significant efforts to connect with the large migrant Bihari population spread across the country.As part of this outreach, Bihar Diwas celebrations are being organized at 75 locations across multiple states between March 22 and 30. Dubey emphasized that these events aim to showcase Bihar's development and seek the continued support of Bihari migrants, who number around two crore.Although many migrants may not return to Bihar to vote, their influence on families back home can shape electoral outcomes. Dubey also reaffirmed the NDA's strong alliance with Bihar Chief Minister Nitish Kumar and the JD(U), dismissing any speculation of rifts.Political analysts believe the BJP is leaving no stone unturned as the Bihar battle heats up. With new dynamics in play, every vote will count in the crucial elections set for November 2025.

# After A Month In Jail, Posani Finally Released!



Actor and politician, Posani Krishna Murali had a horrendous last one month or so, considering the fact that he had been arrested and locked up in the cases related to severe abuses on Chandrababu and Pawan Kalyan's family members.Arrested by Andhra Pradesh, police on February 26, and he was held in several jail ever since then. Finally, he managed to secure bail in all the cases that were filed against him, and subsequently got released today.Posani Krishna Murali managed to secure the bail in all 5 CID cases that were filed against him. Subsequently, he was released from the Guntur sub jail, a short while back, and this must be a very relieving moment for him at multiple levels.Reportedly Posani got emotional immediately after getting released from jail and had an emotional burst as well. This is understandable, considering the fact that he had been a heart patient and struggling with several medical complications for a while now.Despite retiring from politics after the realisation of YSR Congress, in the 2024 Andhra Pradesh election, Posani was still targeted by the AP GOVERNMENT and the police department for his earlier abuses on Kalyan and Chandra Babu.It could be argued that Posani learnt a valuable lesson with this development and he shouldn't be mumbling too much into such matters in the future. Reportedly YSR Congress Senior leader Ambati Rambabu was outside the Guntur Jail and spoke some strength to Posani.

# Trump's Daughter Nails Jiu-Jitsu!

It is known that the Japanese martial arts technique of Jiu Jitsu is one of the most legal mechanisms of combat training in the world, and it takes years of mastering and practising to nail the same. Incidentally, it is now the turn of Ivanka Trump, the daughter of the President of the United States Donald Trump to nail the same.In a new video that is not going viral on social media, we see Ivanka Trump absolutely nailing her martial arts game as she appears to be practising vigourously on the combat sport of Jiu Jitsu.Ivanka took to social media to share this video of herself training in this combat sport, and this video is not trending on social media, as people are amazed by the kind of skills exhibited by the Trump Lady.Usually people from such high profile families tend to be soft and more into luxurious scheme of things. Not often to we see people from wealthy and influential families working out in combat sports, but it appears that Ivanka Trump has a completely different story to tell.Ivanka Trump is a businesswoman, author, and former senior advisor to the U.S. president. She has worked in real estate as an executive at the Trump Organization, launched and later discontinued her own fashion brand, and served in the White House focusing on economic initiatives and workforce development.She has also written books like The Trump Card and Women Who Work. Since leaving politics, she has maintained a lower public profile, focusing on family and private business ventures.



## Irfan Pathan Excluded from IPL Commentary Team




Former Indian cricketer Irfan Pathan has been reportedly removed from the Indian Premier League (IPL) commentary team. This decision comes in the wake of allegations that he made biased comments concerning specific players during his commentary stints. English media outlets have highlighted his absence from the official commentary panel for the IPL's 18th season, which kicks off today. It has been suggested that his removal was due to complaints from some players regarding his commentary, which they perceived as carrying a personal agenda against them.The Board of Control for Cricket in India (BCCI), responsible for the IPL, has previously taken action against commentators who were found to be in breach of conduct. This is not the first instance where the BCCI has decided to exclude commentators from panels due to controversial remarks. In 2019, Sanjay Manjrekar faced exclusion for his critical comments about Indian players and a subsequent dispute with Harsha Bhogle. Similarly, Bhogle was also removed from the commentary team ahead of the 2016 IPL season.Pathan's commentary, specifically during the Border-Gavaskar Trophy series in Australia, stirred controversy among players, leading to at least one player blocking his contact. Following his exclusion from the commentary panel, Pathan launched a YouTube channel, hinting at a direct approach to discussing cricket. He announced his new venture on the 'X' platform, emphasizing a no-filter interaction about the game, "Mic on... Filter off. Let's talk directly with Irfan. Let's talk about the facts."It's worth noting that before his removal, Pathan had been a commentator for several IPL seasons. However, his recent commentary, described by reliable sources as having a "personal agenda," has led to his current predicament. This incident underscores the importance the IPL places on maintaining impartiality and professionalism among its commentators . Conclusively, Irfan Pathan's journey as an IPL commentator has come to a halt due to allegations of biased commentary. His exclusion reflects the BCCI's commitment to upholding the integrity of the commentary panel. As the IPL continues to evolve, the role of commentators remains critical in delivering an unbiased perspective of the game to fans worldwide.

## Tragic Shooting Claims Lives of Father and Daughter in Virginia



In a heartbreaking incident in Accomack County, Virginia, a 24-year-old Indian woman, Urmi Patel, and her father, 56-year-old Pradeep Patel, were fatally shot at a department store where they were employed. The tragedy unfolded on Thursday morning shortly after the establishment had opened for business. George Frazier Devon Wharton, 44, was apprehended and faces charges of first-degree murder, among other felonies and firearms-related crimes. Reports indicate that Wharton entered the store that morning intending to buy alcohol and inquired aggressively about the store's closure the previous evening before he commenced shooting, leading to the immediate death of Pradeep and later, Urmi succumbing to her injuries in the hospital.The Patels, hailing from Mehsana district in Gujarat, India, had immigrated to the United States six years prior, seeking a better life. They were working in the convenience store owned by Paresh Patel, a relative. Overwhelmed by the events, Paresh recounted to WAVY TV in Virginia, "My cousin's wife and her dad were working this morning. Some guy came here and just shot. I don't know what to do." The family, consisting of Pradeep, his wife Hansaben, and their daughter Urmi, were known to be hard-working and dedicated to their new life in the US. Pradeep and Hansaben have two other daughters, one living in Canada and the other in Ahmedabad, India.This incident has plunged the Patel family into mourning, with relatives in India expressing their devastation. Chandu Patel, Pradeep's uncle, revealed their anguish upon hearing the news, stating, "We spoke to his daughter, and she told us everything." The news of the killings spread through news reports and a viral video, shocking the family and the wider community. This act of violence has reverberated through the Indian community in the U.S., especially as it follows another recent tragedy where Mainank Patel, a 36-year-old Indian-origin store owner, was killed in a robbery in North Carolina. The loss of the Patel family members has underscored the vulnerability of immigrants working in small businesses and the broader issues of gun violence in America. This tragic event serves as a painful reminder of the challenges faced by the Indian diaspora, highlighting the need for greater community support and safety measures for immigrants in the country.


## Mother Accused of Killing Son After Disneyland Trip



Recent reports reveal a tragic incident involving a 48-year-old woman of Indian origin, Saritha Ramaraju, who has been accused of a horrific crime. She allegedly ended her 11-year-old son's life by slitting his throat following a trip to Disneyland. The authorities have charged Ramaraju with murder and an additional charge related to the personal use of a knife. This distressing event unfolded in Santa Ana, where Ramaraju was visiting for a custody meeting with her son.It was during this custody visit that the crime occurred. Ramaraju had bought a three-day pass to Disneyland, intending to spend quality time with her son. Their vacation was supposed to conclude on March 19, when she was supposed to check out of their hotel and return her son to his father. However, the visit took a dark turn. Ramaraju contacted emergency services, admitting to taking her son's life and attempting to end her own by consuming pills.Upon their arrival at the hotel, Santa Ana police discovered the young boy deceased, lying on the bed, marking a tragic end to what was supposed to be a joyful vacation. The incident has shocked the community, raising questions about the circumstances leading to such a devastating outcome.Ramaraju, who separated from her husband and left California in 2018, now faces severe legal consequences. If convicted on all counts, she could be sentenced to a maximum of 26 years to life in prison. The case has garnered significant attention, highlighting the gravity of the charges against her.This case underscores the importance of addressing mental health issues and the need for effective intervention strategies to prevent such tragedies. As the legal process unfolds, many are left wondering about the factors that led to this heartbreaking incident.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNLISAM







## ఎంఎస్ ధోని మ్యాజిక్.. రెప్పపాటులో సూర్య కుమార్ యాదవ్ ఔట



ఐపీఎల్ 2025లో సీఎస్కే, ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో ఎంఎస్ ధోని తన అద్భుతమైన వికెట్ కీపింగ్ తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ముంబై కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ను క్షణంలో స్టంప్ ఔట్ చేశాడు. ఈ అద్భుతం చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగింది. ధోని చేసిన ఈ అద్భుతం క్రికెట్ ప్రియులను ఆశ్చర్యపరిచింది. సూర్యకుమార్ యాదవ్ 26 బంతుల్లో 29 పరుగులు చేసి ఔటయ్యాడు. అతను 2 ఫోర్లు, 1 సిక్స్ కొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్టంపింగ్ లు(44) చేసిన ఆటగాడిగా ధోని నిలిచాడు. ముంబైపై ఎంఎస్ ధోని చాకచక్యంగా వ్యవహరించాడు.స్పిన్నర్ నూర్ అహ్మద్ మూడో ఓవర్ వేస్తున్నాడు. అప్పుడు సూర్యకుమార్ యాదవ్ క్రీజు ముందుకు వెళ్లి షాట్ కొట్టాలనుకున్నాడు. కానీ ధోని త్వరగా బెయిల్స్ తొలగించాడు. ఆ సమయంలో సూర్యకుమార్ యాదవ్ కాలు క్రీజు బయట ఉంది. ధోని సూర్యకుమార్ యాదవ్ ను క్షణాల్లో స్టంప్ ఔట్ చేశాడు. ధోని చేసినఈ స్టంపింగ్ అందరినీ ఆశ్చర్యపరిచింది. కామెంటేటర్స్ కూడా ధోనిని ప్రశంసించడం ప్రారంభించారు. ధోనిని బెస్ట్ వికెట్ కీపర్ గా ఎందుకు భావిస్తారో మరోసారి నిరూపించాడు.43 ఏళ్ల వయసులో కూడా ధోని వికెట్ కీపింగ్ మాయాజాలం చెక్కుచెదరకుండా ఉంది. ధోని స్పీడ్, గొప్పశైలి తలైవాను ప్రత్యేకం చేస్తాయి. సూర్యకుమార్ యాదవ్ స్టంపింగ్ సీఎస్కేకు గేమ్-ఛేంజర్ గా నిరూపించబడింది. సూర్య ఔట్ అయిన వెంటనే ముంబై జట్టు రాబిన్ మింజ్, తిలక్ వర్మ రూపంలో మరో రెండు దెబ్బలు తిన్నది.

## బీసీసీఐ వెనక్కి..!



ఉప్పల్ స్టేడియాన్ని రప్పా.. రప్పా.. రఫ్ఫాడించాడు, ఊచకోత కోశాడు, ఉప్పెనలా విరుచుకుపడ్డాడు, రికార్డులు బద్దలకొట్టాడు, సెలక్టర్లకు గట్టి సందేశాం ఇచ్చాడు, టీమిండియాలోకి కమ్‌బ్యాక్ గ్యారెంటీ, బీసీసీఐ మళ్లీ జట్టులోకి తీసుకోవాల్సిందే... ఇప్పటికే అర్థమైపోయి ఉంటది కదా.. ఈ అభిప్రాయాలన్నీ సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ ఇషాన్ కిషన్ గురించి మాట్లాడుకున్నవే. తాజాగా హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన ఐపీఎల్ మ్యాచులో సెంచరీతో చెలరేగి విధ్వంసం సృష్టించాడు. 47 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్స్‌ల సాయంతో 106 నాటౌట్ గా నిలిచాడు. దీంతో.. క్రమశిక్షణరాహిత్యంతో బీసీసీఐ కాంట్రాక్ట్ కోల్పోయి, జాతీయ జట్టుకు దూరమైన అతడిని.. మళ్లీ తీసుకోవాలని క్రికెట్ ఫ్యాన్స్ డిమాండ్లు చేస్తున్నారు.వన్డేల్లో, టీ20ల్లో వికెట్ కీపర్‌గా, బ్యాటర్‌గా .. టీమిండియాకు కీలకంగా వ్యహరించాడు ఇషాన్ కిషన్. వన్డేల్లో డబుల్ సెంచరీ బాదిన అతి తక్కువ మంది బ్యాటర్లలో ఒకడు. అయితే జాతీయ జట్టులో ఆడే ఆటగాళ్లు.. దేశవాళీలోనూ ఆడాలని బీసీసీఐ ఆదేశాలు జారీ చేసింది. కానీ ఆ మాటలను ఇషాన్ కిషన్ పట్టించుకోలేదు. బేఖాతరు చేశాడు. దీంతో ఆగ్రహించిన బీసీసీఐ.. అతడి సెంట్రల్ కాంట్రాక్ట్ ను తొలిగించింది. అతడిపై వేటు వేసి జట్టుకు దూరం చేసింది. దీంతో అతి చిన్న వయసులోనే ఎన్నో ఘనతలు అందుకున్న ఇషాన్.. అంతే చిన్న వయసులో జాతీయ జట్టుకు దూరమవ్వాల్సి వచ్చింది. అలా అతడు టీమిండియా తరఫున చివరిసారిగా 2023 నవంబర్ లో ఆడాడు.బీసీసీఐ వేటు వేయడంతో తన తప్పు తెలుసుకున్న ఇషాన్ కిషన్.. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడటం ప్రారంభించాడు. బుచ్చిబాబు టోర్నీ, దులీప్ ట్రోఫీలో మెరుగైన ప్రదర్శన చేశాడు.ఇండియా సి తరఫున 126 బంతుల్లోనే 111 పరుగులు సెంచరీ బాదాడు. రంజీ ట్రోఫీలో ఝార?ండ్ జట్టు తరఫున మరో శతకం బాదాడు. విజయ్ హాజారే ట్రోఫీలోనూ సెంచరీ చేశాడు. ఇప్పుడు ఐపీఎల్‌లోనూ మెరుపు శతకం బాదేశాడు. అలా వరుసగా సెంచరీలు బాదుతూ.. జాతీయ జట్టు సెలక్టర్లకు తానున్నానని సందేశం పంపుతున్నాడు. క్రికెట్ అభిమానులు కూడా అతడిని వెనక్కి తీసుకోవాలని కోరుతున్నారు. కాబట్టి అతడు క్రమశిక్షణగా ఉంటూ, ఇదే ఫామ్ ను కొనసాగిస్తే మళ్లీ జాతీయ జట్టులోకి తీసుకునే అవకాశం ఉంటుంది.2016లో గుజరాత్ లయన్స్ తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేశాడు ఇషాన్ కిషన్. ఆ తర్వాత 2018లో ముంబయి ఇండియన్స్ లోకి వెళ్లాడు. కానీ 2018, 2019లో నిరాశపరిచాడు. అయితే 2020 నుంచి 2024 వరకు జట్టులో కీలకంగా మారాడు. పలుసార్లు అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కానీ గత సీజన్ లో అతడిని రిలీజ్ చేసింది ముంబయి. దీంతో సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఇషాన్ కిషన్ ను రూ.11.20 కోట్లకు దక్కించుకుంది.

# వ్యూస్ కోసం బ్రతికున్నోళ్లని చంపేస్తారా?



డిజిటల్ యుగం బాగా పెరిగిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ నిజానిజాలతో పని లేకుండా ఎవరికి నచ్చిన కంటెంట్ వాళ్లు పోస్ట్ చేసేస్తున్నారు. కేవలం వ్యూస్, క్లిక్స్ కోసం ఇష్టమొచ్చిన థంబ్‌నైల్స్ పెట్టి కంటెంట్ ను షేర్ చేస్తున్నారు. దీని వల్ల అలాంటి పోస్ట్ లు చేసే వారికి లాభమో నష్టమో పక్కనపెడితే ఆ వీడియో ఎవరి గురించైతే చేశారో వారిని చాలా ఇబ్బందికి గురిచేస్తుంది. ఇప్పుడు అలాంటి ఇబ్బందికే గురైంది టాలీవుడ్ నటి గాయత్రి భార్గవి.తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన గాయత్రి భార్గవి పలు సినిమాల ద్వారా నటిగా, కొన్ని కార్యక్రమాలకు హోస్ట్ గా వ్యవహరించింది. ఆమె కొన్నాళ్ల కిందట ప్రముఖ ఇంటర్వ్యూయర్ స్వప్నకు ఓ యూట్యూబ్ కోసం ఇంటర్వ్యూ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ ఇంటర్వ్యూ నుంచి మిస్ లీడింగ్ థంబ్ నైల్స్ పెట్టారని, ఆల్రెడీ రెండు సార్లు చెప్పానని, అయినా అలానే చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఆ ఇంటర్వ్యూలో గాయత్రి తన భర్త గురించి మాట్లాడింది. గాయత్రి భర్త పేరు విక్రమ్. ఆయనో ఆర్మీ ఆఫీసర్. ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమపడే ఆర్మీ కష్టాలు ఎలా ఉంటాయో ఆమెకు బాగా తెలుసని, ఆర్మీ అధికారుల్లో కొంతమంది డ్యూటీలో ఉన్నప్పుడే దేశం కోసం ప్రాణాలు అర్పించిన సందర్భాల గురించి కూడా తనకు తెలుసని, అందులో ఓ విషాద సంఘటనను ఆ ఇంటర్వ్యూలో గాయత్రి షేర్ చేసుకుంది.గాయత్రి మాట్లాడింది ఇది. కానీ సదరు యూట్యూబ్ ఛానెల్ పెట్టిన యూట్యూబ్ థంబ్‌నైల్స్ వేరు. అసలు ఆమె చెప్పిన దానికి ఏ మాత్రం సంబంధం లేకుండా థంబ్ నైల్ పెట్టారు. గాయత్రి భర్త విక్రమ్ చనిపోయాడనే అర్థం వచ్చేలా ఆ యూట్యూబ్ థంబ్ నైల్ ను పెట్టి భర్తతో గాయత్రి దిగిన ఫోటోలను పెట్టారు.ఆ థంబ్ నైల్స్ పై ఆమె అభ్యంతరం చెప్పడంతో ముందు వాటిని డిలీట్ చేశారని, ఇప్పుడు మళ్లీ కొన్నాళ్లకు అదే తంతు జరుగుతుందని గాయత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఒక సెల్ఫీ వీడియోను షూట్ చేసి తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది గాయత్రి. ఆ వీడియోలో గాయత్రి తన భర్తను చూపిస్తూ, నా భర్త బ్రతికే ఉన్నారని చెప్పింది. ఆర్మీ ఆఫీసర్ కు, ఇండియన్ ఆర్మీకు మీరిచ్చే గౌరవం ఇదేనా అంటూ సదరు యూట్యూబ్ ఛానెల్ ను ఆమె ప్రశ్నిస్తూ తన భర్తకు క్షమాపణలు తెలిపింది గాయత్రి. ఆ థంబ్ నైల్స్ చూస్తుంటే ఆ యూట్యూబ్ ఛానెల్ కు ఆర్మీపై ఎంత గౌరవముందో తెలుస్తోందని గాయత్రి భర్త విక్రమ్ ఆ వీడియోలో అన్నారు. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం ఏమాత్రం మంచిది కాదంటున్న గాయత్రి మీడియా ఇలాంటి విషయాల్లో జవాబుదారీ తనంగా ఉండాలని, ఈ విషయంలో తమకు సదరు యూట్యూబ్ చానెల్ బహిరంగంగా సారీ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ విషయంలో గాయత్రికి సపోర్ట్ చేస్తూ పలువురు కామెంట్స్ పెడుతున్నారు.

## సర్ ప్రైజ్ ఇచ్చారు కానీ..




బ్లాక్‌బస్టర్స్ 'ఛలో', 'భీష్మ' తర్వాత దర్శకుడు వెంకీ కుడుముల తెరకెక్కిస్తున్న మూడో చిత్రం 'రాబిన్ హుడ్'పై మొదటి నుంచి భారీ అంచనాలే ఉన్నాయి. మైత్రి మూవీ మేకర్స్ వంటి పెద్ద బ్యానర్‌పై వస్తుండటంతో ఈ సినిమా పై హైప్ రోజురోజుకీ పెరిగిపోతోంది. హీరో నితిన్, హీరోయిన్ శ్రీలీల కాంబినేషన్‌కి వర్కౌట్ అయ్యేలా ప్రమోషన్స్‌లో రకరకాల వెరైటీలు చేస్తున్నారు. ఎట్టకేలకు గ్రాండ్‌గా ట్రైలర్ విడుదల చేయడంతో సినిమా పట్ల అంచనాలు మరో స్థాయికి చేరాయి.ట్రైలర్ మొత్తం హ్యూమర్, యాక్షన్, ఎమోషన్, అడ్వెంచర్‌తో నిండిపోయి ఉంది. నితిన్‌కి సరిపోయే చురుకైన పాత్ర, ఆయన ఎనర్జీకి తగ్గట్టు సన్నివేశాలు, శ్రీలీలతో కెమిస్ట్రీ, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కామెడీ పాటు మంచి విలన్ లైన్ సినిమాకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. కథ ప్రకారం నితిన్ ఒక సెక్యూరిటీ ఏజెన్సీలో జాయిన్ అయి, ఎన్నారై శ్రీలీలకు సన్నిహితుడవుతాడు. ఈ నేపథ్యంలో అతను తన అసలైన లక్ష్యాన్ని బయటపెడుతూ ఓ ద్వీపాన్ని శాసిస్తున్న పవర్ఫుల్ విలన్ ను టార్గెట్ చేస్తాడు.ఇది ఒక అడ్వెంచరస్ ప్రయాణం కావడం, ట్రైలర్‌లో కనిపించిన, మిషన్ బ్యాక్‌డ్రాప్ లతో కూడిన సన్నివేశాలు సినిమాను మరింత ఇంట్రెస్టింగ్‌గా మార్చేశాయి. ట్రైలర్‌లో డైలాగ్స్, పంచ్‌లు కూడా హైలెట్ అయ్యాయి "ఫోర్ ఫాదర్స్", "జెడ్ ప్లస్ క్యాటగిరీ" వంటి డైలాగ్స్ క్లిక్కయ్యేలా ఉన్నాయి. వెంకీ కుడుముల బ్రాండెడ్ కామెడీ ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది. ట్రైలర్ తో మొత్తంగా సర్ ప్రైజ్ అయితే ఇచ్చారు. కానీ వార్నర్ క్యారెక్టర్ గురించి ఎక్కువగా రివీల్ చేయలేదు.అలాగే, క్రేజీ గెస్ట్ అప్పియరెన్స్‌గా క్రికెటర్ డేవిడ్ వార్నర్ కూడా కనిపించడం సినిమాకు మరో అడ్వాంటేజ్. వార్నర్ క్యారెక్టర్ ఎంత స్క్రీన్ టైమ్‌లో కనిపించబోతుందో తెలియదు కానీ ట్రైలర్‌లో ఆ సన్నివేశం చప్పట్లకు గురవుతోంది. ఇక జీవీ ప్రకాష్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు మంచి ఊపునిచ్చింది. విశ్వాల్ క్యాలిబర్ పరంగా సినిమాటోగ్రఫీ, ఆర్ట్ వర్క్, మేకింగ్ స్టాండర్డ్‌లో మరో స్థాయికి తీసుకెళ్లింది. కామెడీకి, మాస్‌కు, యాక్షన్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లుగా టోటల్ ట్రైలర్ కట్ చాలా సజావుగా ఉంది. శ్రీలీల గ్లామర్, నితిన్ ఎనర్జీ ట్రైలర్‌లో స్పష్టంగా మెరుస్తున్నాయి.మార్చి 28న విడుదలకానున్న ఈ సినిమా సమ్మర్ స్టార్టింగ్‌కు చక్కటి ట్రీట్ అవ్వనుంది. ఇటీవల కాలంలో నితిన్ వరుస సినిమాలతో కాస్త నిరాశపరచగా, ఇప్పుడు 'రాబిన్ హుడ్'తో నితిన్ అభిమానులు ఫుల్ ఖుష్ అయ్యేలా ట్రైలర్ నమ్మకాన్ని ఇచ్చింది. మరి ఈ ట్రైలర్ హైప్ బాక్సాఫీస్ దగ్గర కూడా వర్కౌట్ అవుతుందా లేదా అన్నది మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది.

## తాత సినిమాలపై తారక్ కోరిక ఏ రేంజ్ లో ఉందంటే..



యంగ్ టైగర్ ఎన్టీఆర్‌కు తన తాత ఎన్టీ రామారావుతో గల సినిమాలపై ఎన్నోసారి చర్చలు జరిగినా, అతను ఇప్పటివరకు పూర్తిస్థాయి పౌరాణిక చిత్రాన్ని చేయలేదు. అయితే తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తారక్ చేసిన కామెంట్లు నందమూరి అభిమానులకు కొత్త ఆశలు నూరుస్తున్నాయి. పౌరాణికతలో ఎన్టీఆర్ సినిమాలు చేయగలిగితే మాములుగా ఉండదు. మోడర్న్ టచ్‌లో అదే ఒరవడిని కొనసాగించగలిగే ఆర్హత తారక్‌కు ఉంది అనే అభిప్రాయం చాలాకాలంగా నడుస్తోంది.కానీ తారక్ మాత్రం ఇంతవరకు మామూలు మాస్ కమర్షియల్ చిత్రాలతోనే తన మార్క్ ను చూపిస్తూ వస్తున్నాడు. వాస్తవానికి తన కెరీర్ ఆరంభ దశలో తారక్ అనేక సందర్భాల్లో తన తాత చిత్రాల్లోని డైలాగ్స్‌ని మళ్లీ చెప్పడం, పాటలను రిపీట్ చేయడం చేశాడు. యమదొంగ వంటి సినిమాతో యమగోల గుర్తులను హైలెట్ చేశాడు. కానీ పక్కా పౌరాణిక ఫిలిం మాత్రం చేయలేదు. ఎందుకంటే ఇలాంటి పాత్రలు చెయ్యాలంటే తాత స్థాయికి అనుగుణంగా చేయాల్సి ఉంటుంది.దానికి దర్శకుడు, నిర్మాత మాత్రమే కాదు... సమయానుకూలత, మార్కెట్ అంచనాలు అన్నీ సరిగా ఉండాల్సి ఉంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తారక్ ఈ విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "తాతగారి సినిమాల్లో రీమేక్ చేయడం నాకు ఎంతో గౌరవం. కానీ సరైన దర్శకుడు, నిర్మాత లాంటి కాంబినేషన్ కలిసొస్తేనే దీన్ని చేయగలను. ఆయన పౌరాణిక ప్రస్థానానికి తగిన విలువ కలిగిన సినిమా చేయాలి. అవకాశమొస్తే తప్పకుండా చేయడానికే సిద్ధం," అని తారక్ చెప్పడం మరోసారి ఈ తలంపుల్ని రేచిపించింది.అయితే తారక్ ఫ్యాన్స్‌కు ఇది త్వరగా జరగే విషయం కాదు. ప్రస్తుతం తారక్ చాలా ప్రాజెక్టుల్తో బిజీగా ఉన్నాడు. హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్న వార్ 2, ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న డ్రాగన్, కొరటాల శివతో కలిసి దేవర 2 వంటి భారీ ప్రాజెక్టులు లైన్‌లో ఉన్నాయి. ఇవన్నీ పూర్తవ్వడానికి కనీసం మూడేళ్ల సమయం పడుతుంది. దాంతో, తాత కథల్లో రీమేక్ అయ్యే అవకాశం ఇప్పట్లో కనిపించడం లేదు.కానీ తారక్‌ని మోడ్రన్ ఎరాలో శ్రీకృష్ణుడిగా, శివుడిగా, రాముడిగా స్క్రీన్‌పై చూసే కోరిక అభిమానులలో గట్టిగానే ఉంది. ఎన్టీఆర్ చేసిన పాత్రలను తారక్ నూతన రూపంలో చేయగలిగితే, అది ఫ్యాన్స్‌కి పెద్ద గిఫ్ట్ అవుతుంది. టెక్నికల్‌గా ముందున్న ఈ జనరేషన్‌కి గ్రాఫిక్స్‌తో పాత కథను చెప్పడం కొత్త అనుభూతిని ఇస్తుంది. పైగా తారక్‌కు ఉన్న నటనా సత్తా, డైలాగ్ డెలివరీ పౌరాణిక పాత్రలకు పర్ఫెక్ట్ ఫిట్ అవుతాయి. మొత్తానికి తారక్ గుండెల్లో తాత కథలకు గౌరవం ఎంత ఉందో మరోసారి స్పష్టమైంది. ఇప్పట్లో ఈ ప్రయాణం ప్రారంభం కాకపోయినా, భవిష్యత్తులో ఒకరోజు ఎన్టీఆర్ స్టైల్‌లో పౌరాణిక విజన్‌కి మోడ్రన్ మేకోవర్ ఇవ్వడం పక్కా అని చెప్పవచ్చు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM